ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnol,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 01 సంచిక -298 పేజీలు - 08 వెల - 06/- శుక్రవారం 31 జనవరి 2025

## విశాఖ స్టీల్ ప్లాంట్
# ప్రైవేటీకరణ జరగదు

కేంద్ర మంత్రి కుమారస్వామి

స్టీల్ ప్లాంట్ ను నెంబర్ వన్ ప్లాంట్ గా మారుస్తామని వ్యాఖ్య

మూడు నెలల్లోగా కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామన్న కేంద్ర మంత్రి



. **జనవరి 30 (రిపబ్లిక్ న్యూస్)** ఆధునికీకరణ, విస్తరణ తర్వాత విశాఖ స్టీల్ ప్లాంట్ కు ఆర్థిక కష్టాలు మొదలయ్యాయని కేంద్ర ఉక్కు మంత్రి కుమారస్వామి తెలిపారు. విస్తరణ కోసం బ్యాంకుల నుంచి తీసుకున్న అప్పులు భారంగా మారాయని చెప్పారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు ప్రారంభమైన తర్వాత ఉత్పత్తి తగ్గిందని అన్నారు. ప్రస్తుతం స్టీల్ ప్లాంట్ కు రూ. 35 వేల కోట్ల అప్పులు ఉన్నాయని తెలిపారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని, ప్లాంట్ ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని చెప్పారు. ప్లాంట్ ను సమర్థవంతంగా నిర్వహించి నెంబర్ వన్ ప్లాంట్ గా మారుస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ప్యాకేజీని సమర్థవంతంగా వినియోగించడంపై రోడ్ మ్యాప్ సిద్ధం చేస్తున్నామని చెప్పారు.

## నేటినుంచి పార్లమెంట్



# బడ్జెట్ సమావేశాలు...!!

ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగం

సమావేశాలపై ప్రభుత్వం అఖిలపక్ష భేటీ నిర్వహణ

విపక్షాలకు వక్ఫ్ తదితర బిల్లుల జాబితా అందచేత



న్యూఢిల్లీ, **జనవరి 30 (రిపబ్లిక్ న్యూస్)** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి.తొలిరోజు ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తారు. తరవాత సభలు వాయిదా పడతాయి. ఫిబ్రవరి1న నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెడతారు. ఈ నేపథ్యంలోనే గురువారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో కేంద్రమంత్రులు, పలు పార్టీల ఎంపీలు హాజరయ్యారు. ఈసందర్భంగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే బిల్లుల జాబితాను కేంద్రం అఖిలపక్షానికి అందించింది. ఇందులో వక్ఫ్ సవరణ బిల్లు కూడా ఉంది. బడ్జెట్ సమావేశాల్లోనే వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంట్‌కు తీసుకురానున్నట్లు కేంద్రం తెలిపింది.

మిగతా 2లో

## ఏపీ అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ



2లో

## ప్రభుత్వం, ప్రజల మధ్య వారధి
# 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్

- 'మన మిత్ర' పేరుతో వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రారంభించిన మంత్రి లోకేశ్
- ప్రజల చేతిలోనే ప్రభుత్వం, ప్రజల చేతిలో పాలన, మాది ప్రజాప్రభుత్వం నినాదంతో వాట్సాప్ గవర్నెన్స్
- ధృవపత్రాల కోసం ఎవరూ ఇబ్బంది పడకూడదనే వాట్సాప్ గవర్నెన్స్ అని వ్యాఖ్య
- మొదటి విడతలో 161 రకాల పౌర సేవలు
- దీనికోసం అధికారిక వాట్సాప్ నెంబర్ 9552300009 కేటాయింపు

2లో





## ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు యథాతథం

ఇంటర్ బోర్డు స్పష్టీకరణ

తాజా ప్రతిపాదనలపై ఈ నెల 26 వరకు సలహాలు, సూచనలు స్వీకరించిన ప్రభుత్వం

ఎన్‌సీఈఆర్టీ సిలబస్ అమలు చేస్తూ ప్రస్తుతం ఉన్న విధానంలోనే ఇంటర్ ప్రథమ, ద్వితీయ పబ్లిక్ పరీక్షలు

ఫస్ట్ ఇంటర్ పరీక్షలు నిర్వహించకపోతే విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టరన్న వాదనలు

2లో

## ఫిబ్రవరి 1 నుంచి కొత్త రిజిస్ట్రేషన్ ఛార్జీలు



అమరావతి, **జనవరి 30 (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఫిబ్రవరి 1వ తేదీ నుంచి గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరిగే అవకాశం ఉంది. ఈ మేరకు రిజిస్ట్రేషన్ విలువల సవరణ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మార్కెట్ విలువకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ ఛార్జీలను సవరించాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మేరకు ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి సవరించిన విలువలు అమల్లోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్‌ను ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడియా ఆదేశించారు.ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఆయా ప్రాంతాలలో రిజిస్ట్రేషన్ ఛార్జీల విలువల పెంపు లేదా తగ్గింపునకు అవకాశం ఉంది. ఈ నిర్ణయంతో ఫిబ్రవరి 1 నుంచి రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. దీంతో రాష్ట్రంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద కొన్ని చోట్ల రద్దీ నెలకొంది. కొన్ని చోట్ల రాత్రి వేళల్లో కూడా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది.సాధారణంగా పట్టణ ప్రాంతాల్లో ప్రతి సంవత్సరం ఆగస్టు 1న, గ్రామీణ ప్రాంతాల్లో రెండేళ్లకు ఒకసారి రిజిస్ట్రేషన్ విలువలు, స్ట్రక్చర్ విలువలను సవరించాలి. అయితే గత వైసీపీ ప్రభుత్వం విలువలను భారీగా పెంచిందని భావించిన ఏపీ ప్రభుత్వం, వీటిని సవరించాలని నిర్ణయించింది.



# 15 ప్రాజెక్టులకు ఆమోదం

ఏపీ సీఎం చంద్రబాబు ప్రత్యేక సమావేశం

ప్రధానంగా 15 ప్రాజెక్టులకు ఆమోదం తెలుపుతూ నిర్ణయం

అమరావతి, **జనవరి 30 (రిపబ్లిక్ న్యూస్)** :ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం అమరావతిలో స్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డ్ 3వ సమావేశం జరుగుతోంది. ఈ భేటీలో ప్రధానంగా 15 ప్రాజెక్టులకు సంబందించి పెట్టుబడులకు ఆమోదం తెలుపుతూ నిర్ణయం తీసుకోనున్నారు.

మిగతా 2లో

రూ. 44,776 కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఈ సమావేశంలో ఆమోదం తెలుపనున్నారు. ఈ పెట్టుబడుల ద్వారా దాదాపు 20 వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకావముంది.

# జగన్ బంధువుకు గనులు

కేటాయించిన గనుల శాఖ కార్యదర్శి... ఏపీ ప్రభుత్వం సీరియస్

పులివెందులకు చెందిన వెంకటరెడ్డికి బెరైటీస్ గనులను కేటాయించిన ప్రవీణ్ కుమార్

జగన్‌కు వరుసకు సోదరుడు వెంకటరెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం సీరియస్... సెలవులపై వెళ్లిన ప్రవీణ్ కుమార్



2లో

## జాతిపితకు రాష్ట్రపతి, ప్రధాని నివాళి

రాజ్‌ఘాట్ వద్ద పుష్పాంజలి ఘటించిన నేతలు



రిపబ్లిక్
శుక్రవారం 31 జనవరి 2025

# ప్రభుత్వం, ప్రజల మధ్య వారధి 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్

**అమరావతి, జనవరి 30 (రిపబ్లిక్ న్యూస్)**
'మన మిత్ర' ప్రజల చేతిలోనే ప్రభుత్వం, ప్రజల చేతిలో పాలన, మాది ప్రజాప్రభుత్వం అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ప్రజలు ధృవపత్రాలు, ఇతర సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండా పౌర సేవలను వేగవంతంగా అందజేసేందుకు వాట్సాప్ గవర్నెన్స్ కు కూటమి ప్రభుత్వం నాంది పలికింది. దేశంలో తొలిసారిగా 'మన మిత్ర' పేరుతో ఏపీ ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ కు శ్రీకారం చుట్టింది. ఈ సేవలను ఉండవల్లిలోని నివాసంలో ఈరోజు మంత్రి లోకేశ్ లాంఛనంగా ప్రారంభించారు. దీనికోసం అధికారిక వాట్సాప్ నెంబర్ 9552300009ను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది.

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... యువగళం పేరుతో 3,132 కి.మీల పాదయాత్ర చేశాను. ఈ ఆలోచన యువగళం పాదయాత్ర నుంచి మొదలైంది. నా ప్రసంగాలు చూస్తే మీకు అర్థమవుతుంది. ఒక బటన్ నొక్కితే సినిమా చూస్తున్నాం, భోజనం వస్తోంది, క్యాబ్ వస్తుంది. ఒక బటన్ నొక్కితే ప్రభుత్వం ఎందుకు ప్రజల వద్దకు రాదనే ప్రశ్న ఉత్పన్నమైంది. ఆ ఛాలెంజ్ ను నేను స్వీకరిస్తున్నాని ఆనాడు చెప్పా. అందుకే 'మన మిత్ర' ప్రజల చేతిలోని ప్రభుత్వం, ప్రజల చేతిలో పాలన, మాది ప్రజాప్రభుత్వం నినాదంతో వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రారంభించడం జరుగుతోంది అని మంత్రి లోకేశ్ అన్నారు. ధృవపత్రాల కోసం ఎవరూ ఇబ్బంది పడకూడదనే వాట్సాప్ గవర్నెన్స్

యువగళం పాదయాత్రలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకునే అవకాశం కలిగింది. ఉదయం బస్సు దిగి పాదయాత్ర ప్రారంభించినప్పటి నుంచి మళ్లీ తిరిగి బస్సు ఎక్కేవరకు ప్రజలతో, కార్యకర్తలతో, నాయకులతో ఉన్నా. వారి సమస్యలు విన్నా. రైతులు, మహిళలు, విద్యార్థులు, కులవృత్తుల వారిని కలవడం జరిగింది. వారంతా ఒక్కటే అడిగారు.. కుల ధృవీకరణ పత్రం ఇన్నిసార్లు ఎందుకు తీసుకోవాలి అని. ఆదాయ ధృవపత్రం కోసం మళ్లీ అధికారుల వద్దకు ఎందుకు వెళ్లాలని అడిగారు. పవర్ బిల్లు చెల్లించాలంటే ఎందుకు సీమ్ లెస్ గా చెల్లించలేకపోతున్నాం? బస్సు ఎక్కిన తర్వాతే ఎందుకు టికెట్ తీసుకోవాలి? ముందే తీసుకోకూడదా? అని పదేపదే నన్ను అడిగారు.

గత ఐదేళ్ల పాలనలో సర్టిఫికెట్లు రానివ్వకుండా చేశారు. దుగ్గిరాల మండలంలో ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీ చేసిన టీడీపీ అభ్యర్థికి నాటి ప్రభుత్వం కావాలని సర్టిఫికెట్ ఇవ్వలేదు. వ్యవస్థలో లోపాలను సరిచేయాలని భావించా. ధృవపత్రాల కోసం ఎవరూ ఇబ్బంది పడకూడదు అనే ఆలోచనతో మొదలైంది. ప్రతి ఇంట్లో, జేబులో స్మార్ట్ ఫోన్ ఉంది. 60 శాతం మందికి స్మార్ట్ ఫోన్ ఉంది. వారంతా వాట్సాప్ ఇన్ స్టాల్ చేసుకుంటారు. వాట్సాప్ తో వర్క్ చేయాలని యువగళం పాదయాత్ర సమయంలోనే అనుకున్నా.

దీంతో మెటా ఇండియా హెడ్ సంధ్య గారిని కలిసి మాట్లాడడం జరిగింది. ప్రపంచంలో ఎక్కడా ఇన్ని సేవలు ఒకే ప్లాట్ ఫాం ద్వారా తీసుకురాలేదు. ప్రభుత్వ పరంగా కూడా ఎక్కడా లేదు. మీరు చేయగలుగుతారా? అని అడిగారు. గతేడాది అక్టోబర్ 22న ఢిల్లీలో మెటా సంస్థతో ఒప్పందం చేసుకోవడం జరిగింది. ఆ రోజు నేను ఛాలెంజ్ ను స్వీకరించాను. డిసెంబర్ నాటికి లాంఛ్ చేస్తామని చెప్పడం జరిగింది. ఎంఓయూ జరిగిన మూడు నెలల 9 రోజుల తర్వాత లాంఛ్ చేస్తున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు.

## మొదటి విడతలో అందుబాటులోకి 161 రకాల పౌర సేవలు

వాట్సాప్ గవర్నెన్స్ కు 36 శాఖలను అనుసంధానించాల్సి ఉంటుంది. ఇది చాలా క్లిష్టతరమైన పని. మొదటి విడతలో 161 పౌర సేవలు అందుబాటులోకి తీసుకువస్తున్నాం. రెండో విడతలో 360 పౌర సేవలు ప్రారంభిస్తాం. ప్రభుత్వం, ప్రజల మధ్య వారధి వాట్సాప్ గవర్నెన్స్. రియల్ టైంలో ధృవపత్రాలు అందించే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుంది. సర్టిఫికెట్లు అందజేసినప్పుడు వాటిపై ప్రత్యేక క్యూఆర్ కోడ్ ఉంటుంది. ఆ క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఏపీ గవర్నమెంట్ వెబ్ సైట్ కు ఆ లింక్ వెళ్తుంది. దీంతో నకిలీ సర్టిఫికెట్లకు ఆస్కారం ఉండదు.

బ్లాక్ చైన్ టెక్నాలజీ కూడా త్వరలోనే తీసుకురావాలని మేము నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇప్పుడు నెంబర్ సెలెక్షన్ ద్వారా రెవెన్యూ, మున్సిపల్, ఎండోమెంట్ సర్వీసులతో పాటు అనేక సర్వీసులు తీసుకువచ్చాం. రెండో దశలో ఏఐ బాట్, వాయిస్ ద్వారా కూడా అమలు చేస్తాం. ప్రపంచంలోనే వాట్సాప్ గవర్నెన్స్ అమలు చేస్తున్న తొలి రాష్ట్రం మనది. దీనికి మరింత మెరుగులు దిద్దాల్సిన అవసరం ఉంది. ఇంకా నేర్చుకోవాల్సినవి చాలా ఉన్నాయి. లోటుపాట్లు సరిచేసుకుని మరింత మెరుగ్గా దీనిని తీర్చిదిద్దుతాం. రియల్ టైం గవర్నెన్స్ లో కూడా అన్ని శాఖల నుంచి సమాచారాన్ని తీసుకుని క్రోడీకరిస్తున్నాం. డేటా లేక్ క్రియేట్ చేసి సీమ్ లెస్ సర్వీసెస్ అందిస్తాం. గత మూడు నెలలుగా మా టీం అహర్నిశలు కష్టపడ్డారు. గత 15 రోజులుగా టెస్టింగ్ చేస్తున్నాం. ఇంకా మెరుగులు దిద్దాలని నాకు అర్థమైంది. ఇదొక ప్రయాణం. ఆరు నెలల్లో ఐడియల్ ప్రొడక్ట్ గా తీర్చిదిద్దుతాం. అన్ని సేవలు అందుబాటులోకి తీసుకువస్తాం. పాదయాత్ర హామీని నిలబెట్టుకున్నా. ఆరు నెలల్లో ఎంతమార్పు వస్తుందో ప్రజలే చూస్తారు అని మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు.మెటా ఇండియా వైస్ ప్రెసిడెంట్, హెడ్ సంధ్య దేవనాథన్ మాట్లాడుతూ.. ఈ రోజు మీ మధ్య ఉండటం చాలా ఆనందంగా ఉంది. 'మన మిత్ర' వాట్సాప్ సేవలు ప్రారంభించడం జరుగుతోంది. ప్రతి ఒక్కరి జీవితంలో వాట్సాప్ ప్రముఖ పాత్ర పోషిస్తోంది. 'మన మిత్ర' ద్వారా 161 పౌర సేవలను ప్రతి ఒక్కరికీ అందిస్తాం. ప్రజలు సులభంగా వినియోగించేలా వాట్సాప్ గవర్నెన్స్ ను రూపొందించాం. వాట్సాప్ గవర్నెన్స్ సేవల కోసం చాలా కృషిచేశామన్నారు. ఏపీ ప్రభుత్వంతో కలిసి మన మిత్రను మరింత మెరుగ్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.వాట్సాప్ డైరెక్టర్, ఇండియా హెడ్ రవి గార్గ్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తున్నాం. అయితే సింగిల్ ప్లాట్ ఫామ్ పై అన్ని రకాల సేవలు అందించడం ఎక్కడా లేదు. 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ ను మరింత అభివృద్ధి చేసి మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకువస్తాం. హాయ్ అని టైప్ చేయడం ద్వారా ప్రజలు సులభంగా పౌరసేవలను పొందవచ్చని అన్నారు. ప్రస్తుతం 161 రకాల సేవలను అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటమనేని, ఆర్టీజీఎస్ సీఈవో కె. దినేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు యథాతథం ..
## - ఇంటర్ బోర్డు స్పష్టీకరణ

**అమరావతి, జనవరి 30 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు యథావిధిగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. జాతీయ విద్య పరిశోధన, శిక్షణ మండలి (ఎన్‌సీఈఆర్టీ) సిలబస్ అమలు, పరీక్షల నిర్వహణ, అంతర్గత మార్కుల విధానం లాంటి పలు ప్రతిపాదనలను ఇటీవల ఇంటర్మీడియట్ విద్యామండలి ప్రకటించింది. ఇందులో ప్రధానంగా ఇంటర్ మొదటి సంవత్సరం పబ్లిక్ పరీక్షలను రద్దు చేయాలని నిర్ణయించడం జరిగింది. అయితే ఈ ప్రతిపాదనపై వివిధ వర్గాల నుండి విమర్శలు వ్యక్తం అయ్యాయి.దీంతో ఈ ప్రతిపాదనలపై ఈ నెల 26 వరకు సలహాలు, సూచనలు స్వీకరించింది. ఇంటర్మీడియట్ విద్యలో ప్రతిపాదిత సంస్కరణలపై వచ్చిన సూచనల మేరకు ప్రభుత్వం ఇంటర్ మొదటి సంవత్సరం పబ్లిక్ పరీక్షను యథావిధిగా నిర్వహించలని నిర్ణయం తీసుకుంది. ఫస్ట్ ఇంటర్ పరీక్షలు నిర్వహించకపోతే విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టరని, దీంతో అభ్యాసన సామర్థ్యాలు తగ్గిపోతాయని.. ఇలా పలు సూచనలు వచ్చాయి. దీంతో అంతర్గత మార్కుల విధానం ప్రతిపాదనలను ఇంటర్ బోర్డు విరమించుకోనుంది. ఎన్‌సీఈఆర్టీ సిలబస్ అమలు చేస్తూ ప్రస్తుతం ఉన్న విధానంలోనే ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తారు. అయితే గణితంలో ఏ, బీ పేపర్లు ఉండవు. రెండింటికి కలిపి ఒకే పేపర్‌గా ఇస్తారు. వృక్ష, జంతు శాస్త్రాలు కలిపి జీవశాస్త్రంగా ఒకే పేపరు ఉంటుంది. రెండు భాషల సబ్జెక్టుల్లో ఆంగ్లం తప్పనిసరిగా ఉంటుంది. మరో భాష సబ్జెక్టను విద్యార్థులు ఐచ్ఛికంగా ఎంపిక చేసుకోవచ్చు. త్వరలో ఇంటర్మీడియట్ విద్యామండలి వీటిపై సమావేశం నిర్వహించి తీర్మానాలు చేయనుంది.

# జాతిపితకు రాష్ట్రపతి, ప్రధాని నివాళి
## రాజ్‌ఘాట్ వద్ద పుష్పాంజలి ఘటించిన నేతలు

**న్యూఢిల్లీ,జనవరి 30 (రిపబ్లిక్ న్యూస్)** జాతిపిత, స్వాతంత్య్ర సమరయోధుడు మహాత్మాగాంధీ వర్థంతి సందర్భంగా జాతి యావత్తూ నివాళి అర్పించింది. ఈ సందర్భంగా ఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ నివాళు లర్పించారు. వారు బాపూజీ సమాధి వద్ద పుష్పాంజలి ఘటించారు. పలువురు కేంద్ర మంత్రులు సైతం నేడు గాంధీజికి నివాళులర్పించారు. స్పీకర్ ఓం బిర్లా సైతం నివాళి అర్పించారు. దేశవ్యాప్తంగా జాతిపితకు నివాళి అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.
కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లి కార్జున ఖర్గేలు కూడా జాతిపితకు ఘనంగా నివాళి అర్పించారు. వీరంతా మహాత్ముడికి నివాళి అర్పించారు. పలు రాష్ట్రాల్లో ఆయా ముఖ్యమంత్రులు, మంత్రులు నివాళి అర్పించారు.

# జగన్ బంధువుకు గనులు

**అమరావతి, జనవరి 30 (రిపబ్లిక్ న్యూస్)** మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ బంధువు వెంకటరెడ్డికి బెరైటీస్ గనుల కేటాయింపుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో ప్రస్తుత గనుల శాఖ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ జనవరి 29 నుంచి ఫిబ్రవరి 14 వరకు సెలవుపై వెళ్లారు.దీంతో, గనుల శాఖ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం జీఏడీ కార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనాకు అప్పగించింది. ఏపీఎండీసీ ఎండీ బాధ్యతలను కూడా మీనాకే అప్పగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.పులివెందులకు చెందిన వెంకటరెడ్డికి రాష్ట్ర గనుల శాఖ సంక్రాంతి పండుగ సమయంలో వైఎస్సార్ జిల్లా వేములలో దాదాపు రూ.100 కోట్లకు పైగా విలువ చేసే బెరైటీస్ నిల్వలున్న లీజును కట్టబెట్టింది. వెంకటరెడ్డి మాజీ సీఎం జగన్‌కు వరుసకు సోదరుడు అవుతారు. ఈ నెల 15న లీజు కేటాయిస్తూ గనుల శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. వైఎస్ వెంకటరెడ్డికి 9.55 హెక్టార్లలో 20 ఏళ్ల కాల వ్యవధితో లీజును మంజూరు చేస్తూ గనుల శాఖ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

## బడ్జెట్ సమావేశాలు...!!

**(మొదటి పేజి తరువాయి)**
దీంతోపాటు మొత్తం 16 బిల్లులను సభల్లో ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించింది. ఆ జాబితాను అఖిలపక్షం ముందు ఉంచింది. వక్ఫ్ చట్ట సవరణపై గతంలో కేంద్రం జేపీసీని ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. వక్ఫ్ చట్టంలో మార్పుల పరిశీలన కోసం ఏర్పాటుచేసిన పార్లమెంటరీ సంయుక్త కమిటీ ఇటీవల సవరణ బిల్లును ఆమోదించిన సంగతి తెలిసిందే. విపక్ష ఎంపీలు సహా ఇతరులు మొత్తంగా 44 మార్పులు సూచించగా.. 14 సవరణలను కమిటీ ఆమోదించింది. దానికి సంబంధించిన తుది నివేదికను సిద్ధం చేసి.. తాజాగా లోక్‌సభ స్పీకర్‌కు అందించింది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని తీసుకురావడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని కేంద్రం చెబుతోంది. అయితే, ఈ సవరణలపై విపక్షాలు అసమ్మతి తెలిపాయి. ముస్లింలకు రాజ్యాంగపరంగా ఉన్న హక్కులపై దాడికే ఈ బిల్లును తెచ్చారని, వక్ఫ్‌బోర్డుల పనితీరులో జోక్యం చేసుకోవడమే ప్రభుత్వం అసలు ఉద్దేశమని విపక్ష సభ్యులు ఆరోపించాయి. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బీజేపీ నుంచి జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘ్వాల్ తదితరులు హాజరయ్యారు. కాంగ్రెస్ నుంచి ఎంపీ జైరామ్ రమేశ్, గౌరవ్ గగోయ్ సహా ప్రతిపక్ష ఇండియా కూటమిలోని పార్టీలకు చెందిన పలువురు ఎంపీలు హాజరయ్యారు.

# ఏపీ అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ

**అమరావతి, జనవరి 30 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్‌లో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి సర్కార్ విధివిధానాలు ఖరారు చేసింది. ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం 2025 పేరిట ఆక్రమించుకున్న భూముల క్రమబద్ధీకరణకు సంబంధించిన మార్గదర్శకాలు జారీ చేసింది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి నిబంధనలు జారీ చేసింది. ఆక్రమిత స్థలాల క్రమబద్ధీకరణకు సంబంధించి గతంలో జారీ చేసిన ఉత్తర్వులన్నింటిని పక్కన పెడుతూ జీవో నెంబర్ 30ని జారీ చేసింది. 2019 అక్టోబర్ 15 తేదీని కట్ ఆఫ్ డేట్‌గా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ తేదీ కంటే ముందు ఆక్రమిత స్థలాల్లో నివాసం ఉంటేనే క్రమబద్ధీకరణ దరఖాస్తు చేసేందుకు అవకాశం కల్పించింది. మాస్టర్ ప్లాన్, జోనల్ ప్లాన్‌లో నిర్దేశిత స్థలాలు, లే అవుట్ స్థలాలు, కాలువలు, నదీ ప్రవాహ గట్లు, ఇతర జలవనరులకు సంబంధించిన స్థలాల్లో క్రమబద్ధీకరణ సాధ్యం కాదని స్పష్టం చేసింది. ఖాళీ స్థలాలు, వాటిలో తాత్కాలిక ఇళ్లు కట్టుకున్నా క్రమబద్ధీకరణకు అనర్హులని పేర్కొంటూ మార్గదర్శకాలు జారీ చేసింది. 150 గజాల వరకూ ఉచితంగానే క్రమబద్ధీకరణ చేయనున్నట్టు వెల్లడించింది. 301 గజాల కంటే ఎక్కువ భూమి ఆక్రమణలో ఉంటే సాధారణ రిజిస్ట్రేషన్ విలువతోనే క్రమబద్ధీకరణ చేసేందుకు అవకాశం కల్పిస్తూ.. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలు (బీపీఎల్) ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని ఇళ్లు, గుడిసెలు వేసుకొని ఉంటే అందులో 150 గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరిస్తారు. పేదలు కాని వారు ఉన్నా 150 గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరిస్తారు. దీనికోసం ఈ ఏడాది డి సెంబరు 31 వరకు గ్రామ,వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు సమర్పించాలి. వీటిపై గ్రామ వీఆర్వో, వార్డు అధికారులు విచారణ జరిపి ఆయా ప్రాంతాలను బట్టి తహసిల్దార్, ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్లకు నివేదికలు ఇస్తారు. వాటిని సబ్ డివిజనల్ కమిటీలో చర్చించి ఆమోదిస్తారు. ఆ తర్వాత లబ్ధిదారుల ఎంపికపై ఆదేశాలు ఇస్తారు. వాటి ఆధారంగా తహసిల్దార్ కన్వేయెన్స్ డీడ్‌ల రూపంలో క్రమబద్ధీకరణ ఉత్తర్వులు ఇస్తారు. రెండేళ్ల తర్వాత లబ్ధిదారులకు ఆ భూములపై శాశ్వత హక్కులు ఇస్తారు. ఇదిలాఉండగా, గతంలో జగన్ సర్కారు వద్ద దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నవారు,అసలు దరఖాస్తు చేసుకోనివారు కూడా ఇప్పుడు తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చునని రె వెన్యూశాఖ మార్గదర్శకాల్లో పేర్కొంది. ఇంటిస్థలాల క్రమబద్ధీకరణకు ఎంపికై న వారు ప్రభుత్వం నిర్దేశించిన ఫీజులను రెండు వాయిదాల్లో చెల్లించేలా వెసులుబాటు కల్పించారు. సీఎఫ్‌ఎంఎస్‌లో ఫీజులు చెల్లింపు ఉంటుందని రెవెన్యూశాఖ తెలిపింది. భూముల బేసిక్ విలువను జిల్లా కలెక్టర్ ఖరారు చేస్తారని పేర్కొంది.

# 15 ప్రాజెక్టులకు ఆమోదం

**(మొదటి పేజి తరువాయి)**
గత రెండు సమావేశాల్లో ఆమోదం పొందిన ప్రాజెక్టుల స్థితిగతులపైనా ఈ రోజు చర్చ జరుగుతోంది. ఒప్పందాలపై పరిశ్రమల యాజమాన్యాలతో నిరంతర చర్చల ద్వారా సాధ్యమైనంత త్వరగా ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యేలా చూడాలని సిఎం సిఎం చంద్రబాబు సూచించారు. అధికారులు, మంత్రులు పెట్టుబడులను ట్రాక్ చేయడం ద్వారా త్వరితగతిన ఫలితాలు చూపించాలన్నారు. తీవ్రమైన పోటీ నెలకొన్న నేటి పరిస్థితుల్లో ఫలితాలు రావాలంటే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేసి చూపాలని మంత్రులకు చంద్రబాబు సూచించారు. రాష్ట్ర స్థాయిలో అనుమతులు, క్షేత్ర స్థాయిలో పనులపై కలెక్టర్లతో సమీక్ష చేయాలని ప్రధాన కార్యదర్శికి ముఖ్యమంత్రి ఆదేశించారు. పెట్టుబడులపై దిగ్గజ సంస్థల నుంచి, జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తల నుంచి వస్తున్న స్పందన సంతృప్తి కరంగా ఉందని చంద్రబాబు అభిప్రాయ పడ్డారు. ప్రతి అవకాశాన్ని రాష్ట్రానికి పెట్టుబడులు సాధించేందుకు ఉపయోగించుకోవాలని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. కాగా కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు శుభవార్త అందించింది. వాట్సాప్ గవర్నెన్స్‌కు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఏపీలో గురువారం నుంచి వాట్సాప్ గవర్నెన్స్ అందుబాటులోకి రానుంది. దీనిద్వారా మొదటి విడతగా 161 సేవలను ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందించనుంది. రెండో విడతలో మరిన్ని సేవలు అందుబాటులోకి తెస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. వాట్సాప్ గవర్నెన్స్‌పై సీఎం చంద్రబాబు సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించడానికి, పౌరులకు అవసరమైన సమాచారం అందించడం, ధ్రువపత్రాల జారీ లాంటి పలు సేవలు ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందుబాటులోకి రానున్నాయి. వాట్సాప్ ద్వారా సేవలు అందించేందుకు గతేడాది అక్టోబర్ 22న మెటాతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. తొలి విడతగా పౌరులకు 161 సేవలను కూటమి ప్రభుత్వం అందించనుంది. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు అధికారులు సచివాలయంలో సమీక్షలో ప్రజంటేషన్ ఇచ్చారు. వాట్సాప్ ద్వారా సేవలను ఏ విధంగా పొందవచ్చో దానిపై సీఎం చంద్రబాబుకు అధికారులు వివరించారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా మొదటి విడతలో ఏపీఎస్ ఆర్టీసీ, రెవెన్యూ, దేవాదాయ, ఎనర్జీ, సీఎంఆర్ఎఫ్, అన్నక్యాంటీన్, మున్సిపల్ వంటి పలు శాఖల్లో సుమారు 161 సేవలను పౌరులకు అందుబాటులోకి తెచ్చింది.

# కుంభమేళాలో మరోమారు అగ్నిప్రమాదం
## సెక్టార్-22 వద్ద మంటలు చెలరేగి టెంట్లు దగ్ధం

**లక్నో, జనవరి 30 (రిపబ్లిక్ న్యూస్) :** ప్రయాగ్‌రాజ్‌లో తొక్కిసలాట జరిగిన మరుసటి రోజే భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమమైన మహాకుంభమేళాలో అగ్ని ప్రమాదం జరగడం ఇది రెండోసారి. జనవరి 19న తొలి అగ్నిప్రమాదం జరిగింది. తాజాగా, గురువారం సెక్టార్-22 ప్రాంతంలో మంటలు చెలరేగి ఇప్పటికే అనేక టెంట్లు దగ్ధమయ్యాయి. అగ్నిమాపక దళం సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తోంది. సీనియర్ అధికారులు కూడా ఘటనా స్థలానికి చేరుకున్నారు.



మంటలు చెలరేగిన స్థలంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం జరిగినట్లు సమాచారం లేదు. అయితే, అగ్ని ప్రమాదానికి కారణాలేమిటో ఇంకా తెలియాల్సి ఉంది. కాగా, మౌని అమావాస్య సందర్భంగా బుధవారం తొక్కిసలాట జరిగింది. ఈ విషాధ ఘటనలో 30 మంది మరణించినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం ధృవీకరించింది. వాస్తవానికి 40 మందికి పైగా ప్రాణాలు కోల్పోయినట్లు అనధికారిక సమాచారం. జనవరి 19న జరిగిన కూడా అగ్ని ప్రమాదం జరిగి సుమారు18 టెంట్లు దగ్ధమయ్యాయి. మొత్తంగా మహాకుంభమేళా ప్రారంభైన నాటి నుంచి మూడు అవాంఛనీయ ఘటనలు జరిగాయి. వీటిలో తొక్కిసలాటే అత్యంత విషాదకర ఘటన.మహాకుంభమేళాలో మరోసారి అగ్నిప్రమాదం జరిగింది.
-------------------

# దుకాణాల వద్ద చెత్తకుండీలు తప్పనిసరి

## -రహదారిపై చెత్తాచెదారం వేస్తే చర్యలు - నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు





**కర్నూలు ప్రతినిధి జనవరి 30 (రిపబ్లిక్ న్యూస్)** నగరంలో టీ, తినుబండారాలు వంటి వాణిజ్య దుకాణాల ఎదుట తప్పనిసరిగా చెత్తా కుండీలు ఉండాలని, లేకుంటే సంబంధిత దుకాణదారుడిపై చర్యలు తీసుకుంటామని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అన్నారు. గురువారం ఆయన బంగారు పేట, కొత్త బస్టాండు, బళ్లారి చౌరస్తా, చెన్నమ్మ సర్కిల్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్‌లోని అన్న క్యాంటీన్‌ను సందర్శించారు. పలు ప్రాంతాల్లో దుకాణాల వద్ద రహదారిపై చెత్తాచెదారం ఉండటంపై కమిషనర్ అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరంలో ప్రతి దుకాణం వద్ద తప్పనిసరిగా చెత్తకుండీ ఉండాలని, రహదారిపై చెత్తాచెదారం ఉంటే సంబంధిత దుకాణదారుడిదే బాధ్యతన్నారు. టీ షాపులతో పాటు తినుబండారాలకు సంబంధించిన దుకాణాల వద్ద తప్పనిసరిగా చెత్తకుండీతో పాటు ఆ ప్రాంతం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆ దిశగా సంబంధిత పారిశుద్ధ్య తనిఖీదారుడు చొరవ తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య తనిఖీదారుడు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ముడిని చంపిన మత ఉన్మాదాన్ని తరిమికొడదాం

## -ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ





**కర్నూలు ప్రతినిధి జనవరి 30 (రిపబ్లిక్ న్యూస్)** మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నారాయణ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి సాయి ఉదయ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. మొదట మహాత్మా గాంధీ చిత్రపటానికి నాయకులు మరియు కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ పూలమాల వేసి నివాళి అర్పించారు. ఉద్దేశించి నరసింహ ప్రజాశక్తి జిల్లా మేనేజర్ మాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, నగేష్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో సిపాయిల తిరుగుబాటు తర్వాత భారత ప్రజలను ఐక్యంగా ఉంచుతే బ్రిటిష్ పరిపాలన నడుపుకోవడం కష్టంగా మారుతుందని గ్రహించి భారతదేశంలో మతఉన్మాదాన్ని మతం పేరుతో ప్రజలను చీల్చడానికి బ్రిటిష్ వాడు కుట్ర చేశాడని ఆ కుట్రలో భాగంగానే బ్రిటిష్ వాడి పెంపుడు కుక్కల్లాగా మతోన్మాద సంస్థలను ఏర్పాటు చేశారని ఆరోపించారు. ప్రజలందరిని ఐక్యంగా ఉంచడం కోసం బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా జాతిని ఐక్యం చేసిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ అని కొనిఆడారు. మహాత్మా గాంధీ స్ఫూర్తితో ప్రజలందరూ ఐక్యంగా ఉండి మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ ప్రపంచంలోనే శాంతియుతంగా కోట్లాదిమందిని ఏకం చేసినా గొప్ప నాయకుడని తెలిపారు. అలాంటి మహాత్మా గాంధీని భారత జాతీయ ఉద్యమాన్ని నడిపిన వ్యక్తిని మత ఉన్మాది గాడ్సే 1948 జనవరి 30న తుపాకితో కాల్చి చంపాడని తెలిపారు. కాల్చింది గాడ్సే అయిన అతను ఆ విధంగా ఉన్మాదంతో తయారవడానికి కారణం ఆర్ఎస్ఎస్ మత ఉన్మాదం అని అన్నారు. నేడు మతోన్మాదుల చేతిలో మన భారతదేశం విలవిలలాడుతుందని అందుకే విద్యార్థులు యువకులు అందరూ ఐక్యంగా ముందుకు కదిలి లౌకిక భారతదేశాన్ని మహాత్మా గాంధీ ఇచ్చిన స్ఫూర్తితో శాంతియుతంగా పోరాడి కాపాడుకుందామని పిలుపునిచ్చారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాధారణమైన ప్రజలకు విద్యా వైద్యము సేవా రంగంలోనూ భారీగా కార్పొరేటీకరణ పెంచి ప్రజలకు భారంగా మార్చారని ప్రజలు ప్రభుత్వాలపై పోరాడకుండా మతఉన్మాదాన్ని ఒక ఆయుధంగా ఉపయోగిస్తున్నారని ఈ మతోన్మాదుల పట్ల జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రాము నగర ఉపాధ్యక్షులు అబుబాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అహింసావాది జాతిపిత మహాత్మా గాంధీ

## - జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పీ మురళీకృష్ణ



**కర్నూలు ప్రతినిధి జనవరి 30(రిపబ్లిక్ న్యూస్)** అహింసావాది మన జాతిపిత మహాత్మా గాంధీ గారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పి మురళీకృష్ణ అభిప్రాయపడ్డారు. సమాజంలో నేడు చిన్న చిన్న వివాదాలు పంతాలకు పట్టింపులకు పోయి దాడులు ప్రతి దాడులు హత్యలు ప్రతీకార హత్యలు జరుగుతున్న ఈ కాలంలో ఒక్క అహింసా మార్గం ద్వారానే భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన మహెూన్నత వ్యక్తి మహనీయుడు మన జాతిపిత మహాత్మా గాంధీ ప్రతి ఒక్కరూ జాతిపిత మహాత్మా గాంధీ అడుగుజాడలలో నడవాలని మురళీకృష్ణ అభిప్రాయ పడ్డారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మాగాంధీ 77వ వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ మహాత్మా గాంధీ అహింసావాది అని శాంతి, సహనం, ఓర్పు గలవారని బ్రిటీష్ పాలకులు ఎన్ని ఇబ్బందులు పెట్టినా సహనంతో భరించి చివరకు మనకు స్వాతంత్ర్యం సంపాదించి పెట్టారని అలాంటి మహనీయుల త్యాగాలను భారతజాతి ఎన్నటికీ మరువలేరని మురళీకృష్ణ గల్ అభిప్రాయ పడ్డారు. ముందుగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు స్థానిక కొండారెడ్డి బురుజు వద్ద గల గాంధీ పార్కు నందలి శ్రీ మహాత్మా గాంధీ విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం పార్టీ కార్యాలయం నందు జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటమునకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యకర్తల సమావేశం జరుగినది. ఈ కార్యక్రమములో మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు , పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, జిల్లా కాంగ్రెస్ ఓబిసి చైర్మన్ డివి సాంబశివుడు, కాంగ్రెస్ నాయకులు ఎన్ చంద్రశేఖర్, కే రాఘవేంద్ర రెడ్డి, షేక్ ఖాజా హుస్సేన్, ఈ లాజరస్, మహిళా కాంగ్రెస్ ఏ వెంకట సుజాత, బి సుబ్రహ్మణ్యం, సయ్యద్ ఖాద్రి పాషా, సయ్యద్ నవీద్, డబ్ల్యూ సత్యరాజు, షేక్ మాలిక్ భాష, రంగస్వామి, మల్లేశ్వరి, శ్రీలత మొదలగు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ కి ఘన నివాళి



నంద్యాల జనవరి 30( రిపబ్లిక్ న్యూస్) : జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమము నంద్యాల గాంధీ చౌక్ నందు 77 వ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా APCC రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు పాల్గొన్నారు గాంధీ చౌక్ లోని శ్రీ మహాత్మా గాంధీ గారి విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ సత్యం, అహింస బాపూజీ నమ్మిన సిద్ధాంతాలు. సహాయ నిరాకరణ, సత్యాగ్రహం వంటివి బాపూజీ పోరాట ఆయుధాలు. కుల వివక్ష, మత విద్వేషాలకు ఎదురునిలిచి, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన స్వాతంత్ర్య సమరయోధుడు మన మహాత్మ. బాపూజీ ఆశయాలు, ఆలోచనలు ప్రపంచమంతా శాంతి, సౌభ్రాతృత్వానికి మార్గదర్శకం. భారత ప్రజలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు అందించిన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘనంగా నివాళులు అర్పిస్తున్నాం. నేడు యావత్ భారతజాతి మహాత్మా గాంధీజీ వర్ధంతిని మరియు దేశం కోసం అసువులు బాసిన అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకుంటూ వారిని కూడా స్మరించుకొని ఘనమైన నివాళి అర్పిస్తున్నాను. మాజీ అధికార ప్రతినిధి ఊకొట్టు వాసు మాట్లాడుతూ సత్యం అహింస సత్యాగ్రహం ఆయుధంతో బ్రిటీష్ పరిపాలన నుండి విముక్తి గాంధీజీ నాయకత్వంలో మన దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం సిద్ధించింది 1948 జనవరి 30 తేదీన సాయంత్రం ఐదు గంటల 17 నిమిషాలకు ఢిల్లీలో బిర్లా నివాసం వద్ద ప్రార్థన సమావేశానికి వెళ్తుండగా గాంధీజీని నాథూరామ్ గాడ్సే కాల్చి చంపాడు గాంధీజీ మార్గం గాంధీజీ తత్వం సదా సజీవంగా ఉంటాయి నేడు నవభారత సమాజ నిర్మాణం జరగాలంటే గాంధీజీ మార్గాన్ని అహింస శాంతి గాంధీజీ బోధనలను ఆచరణలో ప్రతి భారతీయుడు మార్గదర్శకంగా నిలబడినప్పుడు అదే గాంధీజీకి ఘనమైన నివాళి గా పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు, మాజీ అధికార ప్రతినిధి ఊకొట్టు వాసు, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ ఖాన్, సీనియర్ నాయకులు అహ్మద్ ఖాన్, బండి ఆత్మకూరు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అబ్రహం, ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు

# గాంధీ కలలు గన్న స్వరాజ్య స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## -ఎం.పి బస్తిపాటి నాగరాజు



**కర్నూలు ప్రతినిధి జనవరి 30 (రిపబ్లిక్ న్యూస్)** జాతిపిత మహాత్మా గాంధీ కలలు గన్న స్వరాజ్య స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎం.పి బస్తిపాటి నాగరాజు పిలుపునిచ్చారు.. గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.. ఎం.పి మాట్లాడుతూ ఆనాడు స్వాతంత్ర కోసం మహాత్మా గాంధీ చేపట్టిన స్వాతంత్ర్య సంగ్రామం స్ఫూర్తిదాయకమన్నారు.. అహింసా వాదమే గాంధీ ఆయుధమని, ఆయన చూపిన అహింసా మార్గంలోనే అందరూ నడవాలని ఎం.పి కోరారు.. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి





**కర్నూలు ప్రతినిధి జనవరి 30 (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి నిర్వహించారు. సందర్భంగా మహాత్మా గాంధీ నివాళులు అర్పిస్తూ వారి వర్ధంతిని పురస్కరించుకొని కమిషన్ లోని ఉద్యోగస్తులందరూ కమిషన్ కోర్టు హాలు నందు హాజరై శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా గాంధీ మహాత్ముని వర్ధంతికి హెచ్ఆర్సీ లోని ప్రజా పౌర సంబంధాల అధికారి పి హనుమంత రెడ్డి , నేతృత్వంలో మహాత్మా గాంధీ నివాళుల లో భాగంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో కమిషన్ విభాగా అధికారులు శ్రీమతి జి సునీత, బొగ్గరం తారక నరసింహ కుమార్ కమిషన్ సిబ్బంది సురేష్ బాబు నల్లమిల్లి శ్రీనివాసుల రెడ్డి ధనరాజ్ రఫీ మరియు ఇతర సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ గారి సేవలు చిరస్మరణీయం



**కర్నూలు ప్రతినిధి జనవరి 30 (రిపబ్లిష్ న్యూస్)** స్వాతంత్ర్య సమరయోధుడు మన జాతిపిత మోహన్ దాస్ కరంచంద్ గాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖధికారి కార్యాలయంలోజిల్లా వైద్య మరియు ఆరోగ్యాశాఖాధికారి డాక్టర్. శాంతి కళ విగ్రహానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. స్మరించుకున్నారు.అమర వీరుల త్యాగాలను గుర్తుచేసుకొని నివాళి అర్పించడంతో పాటు దేశం కోసం ప్రాణాలు అర్పించిన మన దేశ నాయకులకు, మహనీయులకు వినమ్రంగా వందనం చేశారు. డాక్టర్.DPMO ఉమా డాక్టర్. శైలేష్ , డాక్టర్. రఘు , డాక్టర్ రేష్మ, డాక్టర్. రామతులసి ,DPHNO అన్నపూర్ణ , డెమో శ్రీనివాసులు శెట్టి , SO హేమసుందరం పరిపాలనధికారి అరుణ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నరు.

# మహాత్ముని అడుగుజాడలలో నడవాలి

## :- రాయలసీమ శకుంతల





**కర్నూల్ కర్నూలు ప్రతినిధి జనవరి 30 (రిపబ్లిక్ న్యూస్):** కర్నూలు ప్రతి ఒక్కరూ జాతిపిత మహాత్మా గాంధీ అడుగుజాడలలో నడవాలని రాయలసీమ మహిళ సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు, జాతీయ బీసీ మహిళ సంఘం రాష్ట్ర కార్యదర్శి, %వఞ% ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ రాయలసీమ శకుంతల అభిప్రాయ పడ్డారు. మహాత్మాగాంధీ 75వ వర్ధంతి సందర్భంగా గురువారం అశోక్ నగర్ లోని నిరాశ్రయా వసతి గృహం లో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శకుంతల ప్రసంగిస్తూ మహాత్మా గాంధీ గారు అహింసావాది అని శాంతి, సహనం, ఓర్పు గలవారని బ్రిటీష్ పాలకులు ఎన్ని ఇబ్బందులు పెట్టినా సహనంతో భరించి చివరకు మనకు స్వాతంత్ర్యం సంపాదించి పెట్టారని అలాంటి మహనీయుల త్యాగాలను భారతజాతి ఎన్నటికీ మరువలేదన్నారు. కార్యక్రమంలో వసతి గృహ మేనేజర్ గోరంట్లలతా నిరాశ్రయ మహిళలు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్యశాఖలో అవుట్ సోర్సింగ్ పోస్టు భర్తీ



**కర్నూలు ప్రతినిధి జనవరి 30 (రిపబ్లిక్ న్యూస్)** వైద్య ఆరోగ్య శాఖ లో అవుట్ సోర్సింగ్ విదానములో భర్తీ చేయబోవు %ఖీచీూ% పోస్టులకు సంభందించి మెరిట్ జాభితా **https:// Kurnool.ap.gov.in and https:// nandyal.ap.gov.in** అనే వెబ్ సైట్ నందు ఉంచడము జరిగినదని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి గారు తెలియచేసారు. ఏవేనీ అబ్యంతరాలు ఉన్నచో 31.01.2025 నుండి 01.02.2025 తేదీ 5 గంటల లోపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నందు వ్రాతపూర్వకంగా తెలపవలేనని ఒక ప్రకటనలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి తెలియచేసారు.

# వేరుశనగ పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా



**కర్నూలు ప్రతినిధి జనవరి 30 (రిపబ్లిక్ న్యూస్)** ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో వేరుశనగ పంటను రాష్ట్ర ప్రభుత్వమే క్వింటాం 10 వేల రూపాయలకు కొనుగోలు చేయాలని కర్నూలు మార్కెట్ యార్డులో ఏపీ రైతు సంఘం కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శి దంబోళం శ్రీనివాసరావు అధ్యక్షతనధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథ హాజరై మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ మార్కెట్లలో వేరుశనగ ధర పూర్తిగా పతనమయింది కావున రాష్ట్ర ప్రభుత్వమే ఆయిల్ ఫెడ్ ద్వారా క్వింటాం 10 వేల రూపాయలకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు వేరుశనగ ధర పంట రాకముందు ఒక క్వింటం 8 వేల రూపాయలు వరకు ధర పలికిందని రైతులు దగ్గర నుండి పంట మార్కెట్లకి వచ్చేలోగా హఠాత్తుగా 4500 ధర పడిపోయిందని దీనివల్ల వేరుశనగ రైతులు చాలా తీవ్రంగా నష్టపోతున్నారని, ఒక ఎకరం వేరుశెనగ పంట పండించడానికి దాదాపు 60 వేల రూపాయలు ఖర్చు వస్తుందని ఇంత పెట్టుబడిని రైతులు అప్పుచేసి మరి పెడితే పంట పండిన తర్వాత గిట్టుబాటు ధర రాక మరి కొన్నిచోట్ల వ్యాపారస్తులు సిండికేట్ గా ఏర్పడి తక్కువ ధరలకే రైతుల నుండి వేరుశనగ పంట కజేయాలని చూస్తున్నారని దీనివల్ల ఆరుగాలం కష్టపడి పండించిన రైతుకు శ్రమకు తగ్గ ఫలితం రాకుండా తీవ్ర నష్టపోయే ప్రమాదం ఏర్పడుతుందని కావున రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సిండికేట్ గా ఏర్పడిన వ్యాపారులపై చర్యలు తీసుకోవడమే కాకుండా ఆయిల ఫెడ్ ద్వారా వేరుశనగ పంట క్వింటం పదివేల రూపాయలకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని జిల్లాలోని ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి దృష్టికి వేరుశనగ రైతుల కష్టాలను తీసుకెళ్లి రైతులను ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులను సమీకరించి వేరుశనగ రైతులను ఆదుకునేంత వరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి సి మహేష్, నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు, నగర నాయకులు రాముడు ఆచారి కటర్కొండ బొందిమడుగుల రైతులు మహిళలుతదితరులు పాల్గొన్నారు

# రాయలసీమ అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం

### శ్రీరాములు.చైర్మన్ రాయలసీమ విద్యార్థి యువజన సంఘాల JAC



**కర్నూలు ప్రతినిధి జనవరి 30 (రిపబ్లిక్ న్యూస్)** కరువు నేల రాయలసీమ అభివృద్ధి కేవలం రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సాధ్యం రాయలసీమ విద్యార్థి యువజన సంఘాల JAC చైర్మన్ బి.శ్రీరాములు అన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానంద్ రెడ్డి,నందికొట్కూరు శాసన సభ్యులు గిత్త జయసూర్య నాయకత్వంలో రాయలసీమ విద్యార్థి యువజన సంఘాల JAC చైర్మన్ బి.శ్రీరాములు రాష్ట్ర సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్బంగా నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంచార్జ్ మాండ్ర శివానంద్ రెడ్డి నందికొట్కూరు MLA గిత్త జయసూర్య ముఖ్యమంత్రి దృష్టికి పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్ లో లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించాలని అదేవిదంగా శ్రీశైలం నీటిముంపు బాధితులకు న్యాయం చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,బెంగళూరు,కర్నూలు,హైదరాబాద్ ను కలుపుతూ ఓర్వకల్ ఇండస్ట్రియల్ కారిడార్ ని అభివృద్ధి చేయాలన్నారు.ఉమ్మడి కర్నూలు జిల్లా అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి ని కోరారు.రాయలసీమ విద్యార్థి %జీూజ% చైర్మన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువనేత బి.శ్రీరాములు మాట్లాడుతూ గోదావరి నీళ్ళు బనకచర్లకు మళ్లీంచి రాయలసీమను సస్యశ్యామలం చేయాలన్న చంద్రబాబు గారి ఆలోచన చాలా గొప్పది అని కొనియాడారు.

# వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఋణపడి ఉంటా

### : గ్రీవెన్స్ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా జనార్దన్ గౌడ్



**నందికొట్కూరు , జనవరి30, (రిపబ్లిక్ న్యూస్) :** నందికొట్కూరు నియోజకవర్గ వై ఎస్ ఆర్ సీపీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడిగా అనంత జనార్దన్ గౌడ్ ను నియమిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి కేంద్ర కార్యాలయం నుండి ప్రకటన విడుదలైంది. ఈ సందర్భంగా నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు, శాతనకోట గ్రామ సర్పంచ్ అనంత జనార్దన్ గౌడ్ గురువారం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర మాజీ శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నాపై నమ్మకంతో పార్టీ అప్పగించిన బాధ్యతలను వమ్ము చేయకుండా నేను పార్టీ కొరకు పని చేస్తానన్నారు. పార్టీకి ఎప్పటికి రుణపడి ఉంటామన్నారు. నన్ను గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు గా నియమించిన సిద్ధార్థ రెడ్డికి ఋణపడి ఉంటానని అన్నారు.

# పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి కలిసిన ఎమ్మెల్యే శ్యామ్ బాబు

### ముఖ్యమంత్రిని కలిసిన టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర,తుగ్గలి రంగ.



**తుగ్గలి ప్రతినిధి జనవరి 30 (రిపబ్లిక్ న్యూస్)** పత్తికొండ నియోజకవర్గం అభివృద్ధి కొరకు పత్తికొండ శాసనసభ్యులు కేఈ శాంబాబు గురువారం రోజున ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిశారు. అదేవిధంగా ఎమ్మెల్యేతో పాటుగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర,తుగ్గలి రంగ లు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఇరిగేషన్ ప్రాజెక్టును ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికు తెలియజేశామన్నారు.మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ఏర్పాటు వలన పత్తికొండ నియోజకవర్గ ప్రజలకు త్రాగు మరియు సాగునీటికి ఇబ్బందులు ఉండవని తెలియజేశామన్నారు. పత్తికొండ నియోజకవర్గ అభివృద్ధి కొరకు పలు ప్రణాళికలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందజేసినట్లు తెలియజేశారు. దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని తెలియజేశారు..

# ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రాంతాలలోనే పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలి

### :-ఏఐఎస్ఎఫ్ డిమాండ్



కర్నూలు ప్రతినిధి జనవరి 30 రిపబ్లిక్ న్యూస్ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ కర్నూలు జిల్లా సమితి ఆధ్వర్యంలోన స్థానిక జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఆర్.ఐ.ఓ వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న మాట్లాడుతూ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు సప్లమెంటరీ విద్యార్థులకు అదేవిధంగా ఇప్పటివరకు పరీక్ష ఫీజు కట్టనటువంటి ఇంటర్ విద్యార్థులకు మరల అవకాశం ఇస్తున్నాం , చెబుతూ విద్యార్థుల మీద మరొక కుదిబండ మోపే విధంగా తయారయిందని అన్నారు .ఎందుకంటే పరీక్ష ఫీజు ఇప్పుడు ఎవరైతే చలానా తో చెల్లిస్తారో అందరికీ కూడా జిల్లా కేంద్రంలోనే ప్రత్యేక పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని అందులోనే వచ్చి పరీక్ష రాయాలని చెప్పడం చాలా దారుణమైనటువంటి విషయమని ఎందుకంటే జిల్లాలు డివిడ్ అయినా కూడా చాలా జిల్లాలలో ఆర్ఐవో లు కూడా లేరని అయినా కూడా ఒక్కొక్క జిల్లా 200 కిలోమీటర్ల ప్రాంతాలలో విస్తరించి ఉందని కొన్ని ప్రాంతాలకు బస్సుల సౌకర్యం కూడా లేదు అని ఇటువంటి పరిస్థితులలో అక్కడ నుంచి జిల్లా కేంద్రానికి రావడం చాలా కష్టమైనటువంటి పరిస్థితిని కర్నూలు విషయానికే వస్తే ఎక్కడో కర్ణాటక బార్డర్లో హొలగుంద మండలం , ఆలూరు కానీ అనేక ప్రాంతాల నుంచి విద్యార్థులు విద్యను అభ్యసిస్తా ఉన్నారని అక్కడ కూడా చాలామంది విద్యార్థులు పరీక్ష ఫీజులను చెల్లించారని ఆలూరు నియోజకవర్గం కానీ ఆదోని నియోజకవర్గం , మంత్రాలయం నియోజకవర్గం కానీ ఇలా అనేక నియోజకవర్గాలు కూడా కర్నూలు కేంద్రానికి దాదాపు 150 నుంచి 180 కిలోమీటర్ల దూరంలో న విస్తరించి ఉంధని అక్కడి నుంచి కర్నూలు కేంద్రానికి రావాలి అంటే విద్యార్థులు దాదాపు మూడు గంటల ప్రయాణం చేసి రావలసి వస్తుంది అని ఒకవేళ రాతిరే వచ్చి ఉండాలన్న, లాడ్జిలల్లో ఉండి చదువుకోవాల్సిన పరిస్థితి వస్తా ఉందని డబ్బులతోటే అక్కడ ఉండవలసిన పరిస్థితి వస్తా ఉందని దీంతో విద్యార్థుల విద్య మీద దృష్టి పెట్టలేరని నంద్యాల జిల్లా ఎక్కడో శ్రీశైలం నుంచి కూడా విద్యార్థులు వచ్చి నంద్యాలలో పరీక్షలు రాయాలంటే చాలా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి అని ఒక్క రోజు అయితే ఏదో విద్యార్థులు రాసి వెళ్ళగలరని కానీ రెండు మూడు సప్లమెంటరీలు ఉన్నటువంటి పిల్లలు మూడు నాలుగు రోజులు లాడ్జిల్లాలో ఉండాలన్న డబ్బుతో కూడుకున్నటువంటి పరిస్థితి వస్తా ఉందని అమ్మాయిలకైతే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేటువంటి పరిస్థితి వస్తుందని కావున విద్యార్థినిల మీద ఇంటర్మీడియట్ అధికారులు కొంచెం కనికరం చూపించాలని అన్నారు. ఇప్పుడు కూడా పరీక్ష ఫీజు డేట్ అయిపోలేదని ఇంటర్మీడియట్ అధికారులు అనుకుంటే ఇప్పటికైనా తక్షణమే ప్రాంతాలలో ఏర్పాటు చేయవచ్చు . తక్షణమే జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు ఉమ్మడి జిల్లా కలెక్టర్ స్పందించి విద్యార్థులు పరీక్ష ఫీజు కట్టినటువంటి ప్రాంతాలలోనే వారికి పరీక్ష కేంద్రాలని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ నగర సహాయ కార్యదర్శి మధు, నగర ఉపాధ్యక్షులు ప్రశాంత్ నగర కార్యవర్గ సభ్యులు చరణ్, విజయ్, సురేష్,అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ఎవరికీ అవసరంలేని ప్రాంతంలో స్థానిక ప్రజలకు తెలియకుండా

# నివాస భవనాలపై 60 అడుగుల రోడ్డా..?

### రూపాయి రూపాయి కూడ బెట్టుకొని 20,30 ఏళ్ల క్రితం నిర్మించుకున్న ఇండ్ల కూలగొడతారా..?





**కర్నూలు ప్రతినిధి జనవరి 30 (రిపబ్లిక్ న్యూస్)** ఎవరికి అవసరం లేని ప్రాంతంలో దాదాపు రెండు కిలోమీటర్ల మేర నివాస భవనాలపై మంజూరైన 60 అడుగుల రోడ్డును రద్దు చేయాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు కే వరప్రసాద్, జి పుల్లారెడ్డి నగరపాలక సమస్త కమిషనర్ ను కోరారు . 5 కాలనీల నివాస భవనాలపై మంజూరైన 60 అడుగుల రోడ్డును వెంటనే రద్దు చేయాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం ప్రతినిధి బృందం ఆధ్వర్యంలో కాలనీ ప్రజలు నగరపాలక సంస్థ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చారు. ప్రేమనగర్,లక్ష్మి కాలనీ, పోస్టల్ కాలనీ,కోట్ల నగర్,బాలాజీ నగర్ లలో రూపాయి రూపాయి కూడ బెట్టుకొని 20, 30 ఏళ్ల క్రితం పేద మధ్యతరగతి ప్రజలు ఇల్లు నిర్మించు కున్నారన్నారన్నారు. 5 కాలనీలలో రోడ్లు భవనాల ఫోటోలను కమిషనర్ చూపించారు. ఈ ప్రాంతంలో జనసంచారం కూడా చాలా తక్కువగా ఉంటుందన్నారు. 60 అడుగుల రోడ్డు ఎవరికి ఉపయోగపడదని, ఉదయం సాయంత్రం మినహా మిగతా సమయంలో గంటకు 10 మంది కూడా ఆ రోడ్లపై తిరిగే పరిస్థితి లేదన్నారు. గతంలో ఉన్న 40, 60 అడుగుల రోడ్లను కాపాడలేక అవసరంలేని నివాస ప్రాంతాలపై 60 అడుగుల రోడ్డును ఎలా మంజూరు చేస్తారని ప్రశ్నించారు. గతేడాది ఫిబ్రవరిలో మంజూరైన 60 అడుగుల జీవోను రద్దు చేయాలని కమిషనర్ గారి ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఇ వి రమణయ్య,రెడ్డి శేఖర్ రెడ్డి,మహబూబ్ బాషా, రాజేశ్వర్ రెడ్డి,మహమ్మద్ యూనుస్, వెంకటేశ్వర్లు,రమణ గౌడ్,అన్వర్ భాష, లక్ష్మీనారాయణ,హరి కిషన్,సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టీకేఆర్ శర్మ నిస్వార్థ దేశభక్తుడు సమాజ హితాభిలాషి

### -కులాలు పోయినప్పుడే దేశం బాగుపడుతుంది - .మాజీ మంత్రి టీజీ వెంకటేష్.





**కర్నూలు ప్రతినిధి జనవరి 30 (రిపబ్లిక్ న్యూస్)** భిన్నత్వంలో ఏకత్వంలా భారతీయులందరూ ఒకే కుటుంబం అని ఎవరు విడదీయలేరని మాజీ మంత్రి వెంకటేష్ పేర్కొన్నారు.గాంధీ వర్ధంతి సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులు టి కె ఆర్ శర్మ శతజయంతి ఉత్సవ సభ క్లస్టర్ విశ్వవిద్యాలయం, సాహితీ సదస్సు కర్నూలు సంయుక్త ఆధ్వర్యంలో కెవిఆర్ మహిళ డిగ్రీ కళాశాల ప్రకాశం సభ భవనంలో గురువారం నిర్వహించారు. మొదట సభాధ్యక్షులు శ్రీ కురాడి చంద్రశేఖర్ కల్ కూర, అతిధులు మహాత్మా గాంధీ చిత్రపటానికిపూలమాల తో నివాళులర్పించారు. అదేవిధంగా డాక్టర్ ప్రకాశం పంతులు పీవీ నరసింహారావు టీకేఆర్ శర్మ చిత్రపటాలకు పూలమాలలు వేసి అమరవీరులకు నివాళులర్పించారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టీజీ వెంకటేష్ మాట్లాడుతూ గతంలో కులవృత్తుల ద్వారా కులాలు వచ్చాయని ఎంతో మేధా సంపత్తి ఉన్నవారికి కూడా కులం అంటగట్టడం భావ్యం కాదని అన్నారు. విద్యార్థులు కులమతాలకు అతీతంగా అభివృద్ధి చెంది సమాజ హితానికి పాటుపడాలని సూచించారు. క్లస్టర్ విశ్వవిద్యాలయం ఉపకు లపతి ఆచార్య డివిఆర్ సాయి గోపాల్ మాట్లాడుతూ టీకేఆర్ శర్మ శత జయంతి ఉత్సవం జరుపుకోవడం వారి స్ఫూర్తిని తర్వాత తరాల వాళ్లకు అందజేయడం కోసమేనని అన్నారు విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని ఎదగాలని అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని అన్నారు. సభాధ్యక్షులు కురాడి చంద్రశేఖర కల్కూరా మాట్లాడుతూ మహాత్ముడు అంటే మహాశక్తి ఆయన ఒక వ్యవస్థ అని అన్నారు. ఎంతోమంది అనుచరులు ఉన్నా ఆయన పని ఆయన చేసుకొని సామాన్యుల్లో సామాన్యుడిగా సాధారణ జీవితాన్ని గడిపాడని గుర్తు చేశారు. అదేవిధంగా టీ కే ఆర్ శర్మ ఎంతో త్యాగ ధనుడని సభా ముఖంగా గుర్తు చేశారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి దిట్టకవి చక్రపాణి మాట్లాడుతూ మానవ సంబంధాలను గాంధీ అధ్యయనం చేసినట్లుగా ఎవరు అధ్యయనం చేయలేదని సబర్మతి ఆశ్రమంలో విద్య, వైద్యం,స్వయం పోషకం ఈ మూడింటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఆశ్రమ వాసులకు తెలియజేశారన్నారు. టీకేఆర్ శర్మగారు గాంధీ బాటలో నడిచిఆదర్శవంతుడయ్యారన్నారు . ప్రిన్సిపల్ వీవీఎస్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎన్నో పోరాటాలు జరిగాయని అవి అన్ని ఆయుధాలు మందు గుండు సామాగ్రితో జరిగితే శాంతి అహింస ద్వారా స్వాతంత్రాన్ని సాధించిన వ్యక్తి మహాత్మా గాంధీ అని అన్నారు. ఒకటో తరగతి నుండి ఏడవ తరగతి పాఠ్య పుస్తకాలలో గాంధీ జీవిత చరిత్ర, స్వాతంత్రం గురించి ఉండాలని కోరారు.

సి సంజీవరెడ్డి మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా చెప్పిన వ్యక్తి మహాత్మా గాంధీ అని గుర్తు చేశారు. అదేవిధంగా నిర్భయంగా వ్యవహరించిన నాయకుడు టీకేఆర్ శర్మగారు సమ సమాజాన్ని కాంక్షించారన్నారు .మాజీ ఎమ్మెల్సీ విజయ్ కుమార్ మాట్లాడుతూ పాత తరం రాజకీయాలు రావాలని అందుకు అన్ని పార్టీలకు కృషి చేయాలని కోరారు.విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు జి రాఘవరెడ్డి టీకేఆర్ శర్మ గారి సేవలను కొనియాడారు. వీవీఎస్ మూర్తి మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. జయప్రకాష్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులను గుర్తు పెట్టుకొని ఇంత గొప్ప సభ జరపడం సంతోషమన్నారు. డిఎస్పి మహబూబ్ బాషా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు ఆశయాలను నెరవేర్చేందుకు గాంధీ వలే చక్కటి క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. కొట్టే చెన్నయ్య మాట్లాడుతూ చరిత్రకారుల గురించి తల్లిదండ్రులే తమపిల్లలకుతెలియజేయాలన్నా.రు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన వక్రీతో పోటీలలో వకృత్వపు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు పి శ్రీకాంత్ గారునగదు బహుమతులు ఇవ్వడం జరిగింది. కార్యక్రమం సమన్వయం డాక్టర్ పార్వతీదేవి చేయగా,టీకేఆర్ కృష్ణ మూర్తి మురళీమోహన్ ఇతర సభ్యులు అతిథులను శాలువా మొమెంటులతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ జే ఎస్ ఆర్ కే శర్మ సుబ్బలక్ష్మి హెచ్ కే మనోహర్ జీవీఎస్ మూర్తి రెడ్డి కేజీ గంగాధర్ రెడ్డి జయప్రకాష్ , ఎలమర్తి రమణయ్య జయలక్ష్మి జయ సుశీల సునీత పద్మావతి మణికంఠ తదితర అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విజన్ 2047 పేరుతో కలల రాజ్యంలో చంద్రబాబు..

**సెకి ఒప్పందలను రద్దు చేయాలి.. సూపర్ సిక్స్ పథకాలు గాలికి వదిలేస్తున్నారు.**

**విద్యుత్ చార్జీలు పెంపు, స్మార్ట్ మీటర్ల ను ఉప సంహారించుకోకపోతే ప్రజా ఉద్యమం తప్పదు..**

**జీపు జాత ప్రారంభ సభలో సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే ఎం ఏ గఫూర్**



నంద్యాల జనవరి 30( రిపబ్లిక్ న్యూస్) :
ఆదానితో చేసుకున్న విద్యుత్ ఒప్పందలను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం తక్షణమే రద్దు చేసుకోవాలని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే ఎం ఏ గఫూర్ డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 1,2,3 తేదీలలో నెల్లూరులో జరుగుతున్న సిపిఎం రాష్ట్ర మహాసభల సందర్భంగా విద్యుత్ చార్జీలు తగ్గించాలని ,ట్రూ అప్ చార్జీలు ఉపసంహారించుకోవాలని కోరుతూ నెల్లూరు జిల్లాకు బయలుదేరిన సిపిఎం జీపు జాతను గాంధీ చౌక్ వద్ద ఎం. ఏ.గఫూర్,పార్టీ జిల్లా కార్యదర్శి టి. రమేష్ కుమార్,కార్యదర్శి వర్గ సభ్యులు నాగరాజు, ఏసు రత్నం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ లతో కలిసి ప్రారంభించారు. అంతకు ముందు జరిగిన ప్రారంభ సభకు పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ అధ్యక్షత వహించగా ఈ సందర్భంగా ఎం ఏ గఫూర్ మాట్లాడుతూ నెల్లూరులో జరుగుతున్న సిపిఎం రాష్ట్ర మహాసభల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా జీపు జాతాలు నెల్లూరుకు బయలుదేరుతున్నాయని. వైజాగ్ నుండి విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడాలని ఒక జీపు జాత, కడపలో స్టీల్ పరిశ్రమను ఏర్పాటు చేయాలని ఒక జిపు జాత, నంద్యాల నుండి విద్యుత్ చార్జీలు తగ్గించాలని, సెకి ఒప్పందాలను రద్దు చేయాలని కోరుతూ జీపు జాతాలు బయలుదేరుతున్నాయన్నారు.
ఈ క్రమంలోనే నంద్యాల జిల్లా కేంద్రంలో జీపు జాతను ప్రారంభించామన్నారు.
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ 2047 పేరుతో కలల రాజ్యాన్ని తెస్తున్నడన్నారు. మరోసారి రాష్ట్ర ప్రజలను మాయాజాలంలోకి తీసుకుపోతున్నాడని ఏద్దేవా చేశారు. గతంలో కూడా విజన్ 2020 అంటూ ప్రజలను మోసం చేశారని వ్యాఖ్యనించారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం ఇప్పట్లో సాధ్యం కాదని ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులెత్తేశాడని విమర్శించారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేమాని సీఎం ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జగన్ ప్రభుత్వంలో అమలు చేస్తున్న స్మార్ట్ మీటర్ల పై బోగసని, ప్రజలపైన భారలు పడుతాయాని చెప్పిన చంద్రబాబు, నారా లోకేష్ లు అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేస్తున్నారని ప్రతి ఇంటికి, రైతుల మోటార్లకు స్మార్ట్ మీటర్లు పెడుతున్నారని తెలిపారు. రాష్టంలో సోలార్ కార్పొరేషన్ ప్రజల కోసం కాదని ఆదాని ఆదాని కోసమని అర్ధమౌతుందన్నారు. గ్రీన్ ఎనర్జీ ఏర్పాటులో 1,750 కోట్లు అవినీతి జరిగిందని ఎఫ్ బి ఐ చెప్పినప్పటికి ఈ ప్రభుత్వం ఎందుకు ఒప్పందలను రద్దు చేయడం లేదని గఫూర్ సీఎం చంద్రబాబు ను ప్రశ్నించారు. స్మార్ట్ మీటర్ల అమలు విషయంలో ఆదానితో జగన్ చేసుకున్న ఒప్పందలను రద్దు చేయకుండా వాటిని పరిశీలిస్తున్నామని చంద్రబాబు ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. 2 నెల నుండి ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలపైన 200 నుండి 300 రూపాయలు వరకు వసూలు చేస్తున్నారని తెలిపారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ఎక్కువ ఖర్చు ఉండదని అయిన ప్రజాపైన భారలు వేస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు సహజ సిద్దంగా వచ్చే గాలిని కూడా వ్యాపారంగా మార్చి ప్రజలకు అమ్ముతున్నారని ఆదానికి దోచిపెడుతున్నాడని ఆరోపించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆదానితో గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పంధాలను రద్దు చేసుకోవాలని గఫూర్ డిమాండ్ చేశారు. ఆదాని ఒప్పంధాలను రద్దు చేసుకుంటే చంద్రబాబు పీఠం కింద నరేంద్ర మోడీ సెగ పెడుతాడనే భయం చంద్రబాబు లో ఉందన్నారు. విద్యుత్ చార్జీలు తగ్గించక పోతే ప్రజా ఉద్యమం తప్పదని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు నెల్లూరులో జరుగుతున్న రాష్ట్ర మహాసభల్లో ప్రజా సమస్యల పైన రైతు గిట్టుబాటు ధరల పైన విద్యుత్ ఛార్జీల పైన చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యచరణను రూపొందించ బోతున్నట్లు ఆయన వెల్లడించారు.

### డిప్యూటీ సీఎం పదవి పై చర్చ కంటే.. ఇచ్చిన హామీలు అమలులో దృష్టి పెట్టాలి..

సీఎం పదవీ పైన ఉన్న శ్రద్ధ హామీల అమలు పైన కూటమి నాయకులకు లేదని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం. ఏ గఫూర్ అన్నారు.. చంద్రబాబు నాయుడిని టీడీపీ వాళ్లే పైకి పంపించి లోకేష్ ను సీఎం గా చేయాలని చూస్తున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని చూస్తే అలా అనిపిస్తుందని విలేకర్లు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. లోకేష్ డిప్యూటీ సీఎం, సీఎం అని జరుగుతున్న ప్రచారం సరైంది కాదని గతంలో జగన్ కూడా తన తండ్రి చనిపోతే శవాన్ని పక్కన పెట్టుకొని సీఎం పదవీకోసం సంతకాలు పెట్టించుకున్నాడని 5 ఏళ్ల గా ఉన్న జగన్ పరిస్థితి ఎలా అయ్యిందో లోకేష్ పరిస్థితి కూడా అలానే ఉంటుందని గఫూర్ స్పందించారు.
అనంతరం రమేష్ కుమార్ మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు తగ్గించే వరకు సిపిఎం పార్టీ ఆందోళన చేపడుతుందన్నారు. చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వచ్చిన ఆరు నెలలలో ప్రజల పైన అనేక భారాలు వేస్తున్నాడని, విద్యుత్ ఉత్పత్తి కోసం కొనుగోలు చేసిన బొగ్గు రవాణా చార్జీలను కూడా ప్రజల పైన వేస్తున్నారని ఆయన ఆరోపించారు. జీపు జాత ప్రారంభోత్సవ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పుల్లా నరసింహ,బాలవెంకట్, నాగరాజు , ఎం ఆర్ నాయక్,సీనియర్ నాయకులు తోట మద్దులు,శ్రీనివాస మూర్తి, రామరాజు,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కె ఎం డి గౌస్, వెంకట లింగం, జైలాన్,శివ వీరితోపాటు ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు వందలాది మంది పాల్గొనడం జరిగింది.

### మతోన్మాదుల చేతుల్లో మహాత్మా గాంధీ బలి..ఎం ఏ గఫూర్

మతోన్మాదుల మహాత్మా గాంధీ ని బలితీసుకున్నారని సిపిఎం పార్టీ మాజీ ఎం ఏ గఫూర్ పేర్కొన్నారు. గురువారం గాంధీ వర్ధంతి కావడంతో జీపు జాతను ప్రారంభించడానికి వచ్చిన ఆయన గాంధీ విగ్రహానికి ఎం ఏ గఫూర్, సిపిఎం నాయకులు పూల మాల వేసి ఘన నివ్వాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతి ఐక్యత కోసం, మత సామరస్యం కోసం గాంధీజీ పని చేశారని ఆయన దేశం కోసం చేసిన సేవలను కొనియాడారు. ఆయన అడుగు జాడల్లో నడవాలని గఫూర్ సూచించారు.

### పాదయాత్ర సాగేదిలా

నంద్యాల జిల్లా కేంద్రం గాంధీ చౌక్ నుండి ప్రారంభమైన జీపు జాత పాణ్యం, బనగానపల్లె, కోవెలకుంట్ల, దొర్నిపాడు, ఆళ్లగడ్డ, చాగలమర్రి మీదుగా ప్రొద్దుటూరు వరకు జాత సాగుతుంది.. రాత్రి అక్కడే బస చేసి 31 వ తేదీ న ఉదయం అక్కడ ప్రారంభమై మైదుకూరు, బద్వేల్ మీదుగా నెల్లూరుకు 1 వ తారీకుకు చేరుకొని అక్కడ జీపు జాత ముగిస్తుంది...

# వైద్యం పేరుతో ప్రజల ప్రాణాలు తీస్తున్న ఓమ్ని హాస్పిటల్ సీజ్ చేయాలి : ఏఐవైఎఫ్

**కర్నూలు ప్రతినిధి జనవరి 30 రిపబ్లిక్ న్యూస్**
వైద్యం కోసం వస్తే ప్రాణాలు కాపాడాల్సింది పోయి ప్రజల ప్రాణాలు తీస్తున్న ఓమ్ని హాస్పిటల్ సీజ్ చేసి కురువ ఆదిలక్ష్మి మృతికి కారణమైన డాక్టర్లను అరెస్టు చేయాలని మృతురాలి కుటుంబ సభ్యులతో కలిసి ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఓమ్ని హాస్పిటల్ ముందు ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, నగర కార్యదర్శి బిసన్న లు మాట్లాడుతూ ఓపెన్ హార్ట్ సర్జరీ కోసం బండగట్టు గ్రామం దేవనకొండ మండలానికి చెందిన కురువ ఆదిలక్ష్మి గత 40 రోజుల కింద ఆరోగ్యశ్రీ కింద జాయిన్ అయినప్పటికీ సర్జరీ కోసం ఆరోగ్యశ్రీ అప్రూవల్ అయినప్పటికీ పేషంట్ బంధువుల దగ్గర 70 వేల రూపాయల వసూలు చేయడమే కాకుండా నిర్లక్ష్యంగా సర్జరీ చేయడంతో సర్జరీ జరిగిన నాటినుండే అనేక అనారోగ్య సమస్యలతో తిరిగి హాస్పిటల్ కి వస్తే డాక్టర్లు సరిగా ప్రకటించుకోకుండా వారం రోజుల్లో 7 లక్షల 70 వేల రూపాయలు బిల్లు చేసి నిన్నటి రోజున ఉదయం చనిపోతే ఓమ్ని హాస్పిటల్ యాజమాన్యం అక్కడి




డాక్టర్లు ఆ విషయాన్ని దాచిపెట్టి మృతురాలి బంధువులు ఎన్నిసార్లు నిలదీసినప్పటికీ సరైన సమాచారం ఇవ్వకుండా కాలయాపన చేసి ఈరోజు తెల్లవారుజామున 2 గంటలకి హడావిడిగా ఆదిలక్ష్మి చనిపోయిందని వాడిని తీసుకెళ్లాలని ఆమె బంధువులను బలవంతం చేశారని వారు పేర్కొన్నారు ఓమ్ని హాస్పిటల్ లో గతంలో హర్షవర్ధన్ నాయుడు అనే యువకుడు కూడా ఓపెన్ హార్ట్ సర్జరీ చేసి డాక్టర్ అందుబాటులో లేకపోవడం వల్ల చనిపోయిన సంఘటన ఉందని అదేవిధంగా సీసం గుంతల గ్రామానికి చెందిన రామచంద్రుడు అని యువకునికి కిడ్నీల ఆపరేషన్ చేసి కిడ్నీలో చెడగొట్టిన ఘనత




ఓమ్ని హాస్పిటల్ డాక్టర్లకు చెందుతుందని ఇలా నిర్లక్ష్యంగా వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలు తీస్తున్న ఓమ్ని హాస్పిటల్లో సీట్ చేసి యాజమాన్యాన్ని వెంటనే అరెస్టు చేయాలని వారి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు నాగరాజు నగర నాయకులు కృష్ణ, చంటి, మధు, శ్రీనివాసులు, శివుడు, ఆనందు మృతురాలి బంధువులు అంజి, కురువ రామాంజనేయులు, కురువ చిన్న, తదితరులు పాల్గొన్నారు

### ఆధాని తో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తక్షణమే రద్దు చేసుకోవాలి,



**పాణ్యం, జనవరి,29,ప్రజా రిపబ్లిక్ న్యూస్,** పాణ్యం విద్యుత్ ఛార్జీలు పెంపు స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోకపోతే ప్రజా ఉద్యమం తప్పదు. సిపిఎంనెల్లూరులో జరుగు సిపిఎం రాష్ట్ర మహాసభల సందర్భంగా జీపు జాత నంద్యాలలో బయలుదేరి పాణ్యం చేరుకున్న సందర్భంగా మండల కేంద్రమైన పాణ్యం లో సిపిఎం నంద్యాల జిల్లా నాయకులు నాగరాజు. బాల వెంకట్ . నరసింహ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జీపు దాతలు నెల్లూరుకు బయలుదేరుతున్నాయని వైజాగ్ విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడాలని కడప స్టీల్ ప్లాంట్ పరిశ్రమ ఏర్పాటు చేయాలని విద్యుత్ చార్జీలు తగ్గించాలని షేకి ఒప్పందాలను రద్దు చేయాలని . ఆదాని తో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం తక్షణమే రద్దు చేసుకోవాలని లేకుంటే ప్రజా ఉద్యమం తప్పదు అన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మండల నాయకులు భాస్కర్ అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ నాయకులు నాగరాజు ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రాజు మండల నాయకులు చెన్నయ్య దావీదు కాశీం ఆటో వర్కర్లు హామాలి కార్మికులు పాల్గొన్నారు

# నా ఉద్యోగాని తీసేసేందుకు కుట్ర...

**పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన బాధితురాలు డి. హెచ్ లక్ష్మి దేవి**





తేది:- 30/01/2025

To,
Circle Inspector of Police, Alur
Alur Mandal, Kurnool Dist.

అయ్యా...!

నా పేరు డి.హెచ్.లక్ష్మిదేవి నా భార్త పేరు బి.బాబు, ఇంటి నెంబరు 2/751A, కోయ నగర్, ఆలూరు మండలం, కర్నూలు జిల్లా నాకు RC.No.1480/A3/KGBV Recruitment /2024 తేది:- 18.11.2024 ( జతపరచడమైనది)వ తేదినాడు నాకు కర్నూలు DEO గారు నాకు ఆర్డర్స్ ఇచ్చివున్నారు, నేను వెంటనే 23.11.2024వ తేదినాడు నేను KGBV Type IV -Girls Hostel, Alur నందు చౌకీదర్ పోస్ట్ గా జాయిన్ అయ్యాను, ఆనాటి నుండి 23.12.2024వ తేదివరకు పనిచేసినాను, ఐతె మా స్కూల్ నందు నేను ఒక నెలపాటు పనిచేసిన తరువాత వార్డన్ మరియు ప్రిన్సిపల్ గారు ఇరువురు కలసి మా ఇంటిలో రోజు పనిచేయలి అని చెప్పినారు, ఐతె నేను హాస్టల్ కు మాత్రమే చేస్తాను అని చెప్పినాను అప్పుడు నువ్వు మా ఇంటిలో పనిచేయకపోతే నువ్వు హాస్టల్ కు రావలసిన అవసరం లేదు. అని ప్రిన్సిపల్ మరియు వార్డెన్ గారు నన్ను తేది.23.12.2024 నాడు నన్ను పిలిచి నువ్వు సంతకము చెయ్ అని చెప్పగా నేను ఎందుకు అనగా అప్పుడు నువ్వు సంతకము పెడితే నే నీకు జీతము వస్తుంది లేదంటే నీకు జీతము రాదు అని చెప్పినారు వెంటనే నేను తెల్ల కాగితము పై సంతకము పెట్టినాను, పెట్టిన వెంటనే రేపటి నుండి నువ్వు పనికి రావలసిన అవసరం లేదు అని చెప్పినారు ఎందుకు అని అడుగగా నువ్వు మాకు సగము జీతము ఇస్తావా లేదంటే పని మానేస్తవ అని ఇరువురు కలసి నన్ను అడిగినారు. అప్పుడు నేను వార్డన్ మరియు ప్రిన్సిపల్ వారికి అయ్య నా భార్త చెప్పులు కుట్టుకొని బస్టాండులో జీవిస్తున్నాము అని చెబితే వారు మాకు అయితే ఒకేసారి 3 లక్షల రూపాయలు ప్రిన్సిపల్ ఐనా రాగవరావు గారిఖ మరియు 2 లక్షల రూపాయలు వార్డన్ సుధారాణి గారికి ఇస్తే నిన్ను పనిలో తీసుకుంటాము అని చెప్పినారు అందుకు నేను డబ్బులు ఇవ్వలేను అని చెప్పగా మా చేతిలో ఏమీలేదు నువ్వు డబ్బులు ఇవ్వలేక పోతే పని లేదు అని కరకండిగా చెప్పినారు.. వెంటనే నేను నా భర్త 06.01.2025 కలసి ప్రిన్సిపల్ గారి ఇంటికి వెళ్ళి మాట్లాడినము నేను నా భర్త ఇరువురు కలసి రాగవరావు గారి కాళ్ళు పట్టుకుంటే అయన సరే ఇప్పటినుండి మీరు మేము చెప్పినట్లు వినాలి అని చెప్పినారు సరే అని



చెప్పగా నీవు పెట్టిన తెల్ల కాగితము పై సంతకము మేము నిన్ను పనివదిలేస్తావు ఈ పని ఇష్టము లేదు అని నీకు తెలియకుండా వ్రాసిపంపినము మీరు ఇంతగా ప్రాదేయపడుతున్నారు కాబట్టి రేపు అనగా 07-01-2025 వ తేదినాడు లెటర్ రాసుకొని రండి అని చెప్పి అయన చెప్పినట్లుగా లెటర్ వ్రాసుకొని ఇచ్చినాను. కానీ నాకు అప్పటికే నన్ను పనిలోనుండి తిసివేసినారు అయ్యా నాతో తెల్లపేపరు పై సంతకము చేపించుకొని నందుకు మరియు నన్ను డబ్బులు డిమాండ్ చేసినందుకు గాను రాగవరావు ప్రిన్సిపల్ గారి పై మరియు వార్డన్ ఐన సుధారాణి గారి పై తగు చట్టపరమైన చర్యలు తిసుకోవాలని మనవి చేసుకొనుచున్నాను.

ఇట్లు
తమ విదేయురాలు
[signature]

నకలు
1. S.P. కర్నూలు వారికి తగ్గు చర్యల నిమిత్తము
2. Deputy Superdent of Police పత్తికోండ వారికి తగు చర్యలనిమిత్తము.

ఆలూరు జనవరి 30 ( రిపబ్లిక్ న్యూస్) :
ఆలూరు కేజీబీవి టైప్ ఫోర్ - బాలికల హాస్టల్ (ఏపి మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ )నందు చౌకీదర్ పోస్ట్ లో విధులు నిర్వహిస్తున్న నన్ను అడిగిన డబ్బు ఇవ్వనందుకు పోస్ట్ నుండి నా ఉద్యోగాని తీసేసేందుకు ప్రిన్సిపల్ రాఘవ రావు, వార్డెన్ సుధారాణి కుట్ర పన్నుతున్నారని బాధితురాలు ఆలూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. గురువారం ఆమే విలేకరులతో మాట్లాడుతూ ఆర్సి. నెం. 1480/ఏ3/కెజిబివి 2024 న రిక్రూటిమెంట్ జరిగిందని మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ నందు చౌకిదర్ గా 18.11.2024న కర్నూలు డిఈఓ ఆర్డర్ ఇచ్చినట్లు తెలిపారు. 23.11.2024 న పోస్ట్ లో చేరి 23.12.2024వరకు పని చేయాగ ప్రిన్సిపల్, వార్డెన్ కలసి హాస్టల్ తో పాటు తమ ఇళ్లలో పనిచేయాలని తెలిపారు. హాస్టల్లో మాత్రమే పనిచేస్తానని తెలిపానన్నారు. 23న నన్ను ప్రిన్సిపల్, వార్డెన్ పిలిపించి నీకు జీతం కొరకు బిల్లు పెట్టాలి సంతకం చేయమని తెల్ల పేపర్ పై సంతకం చేయించుకొని నాకు తెలియకుండా డిఈఓ కు రాజీనామా చేసినట్లు పంపించారన్నారు. నాకు తెలిసిన వెంటనే అడగగా నీ జీతంలో సగం మాకు ఇవ్వాలని లేకపోతే 3లక్షలు ప్రిన్సిపల్ కు రెండు లక్షలు వార్డెన్ కు ఇవ్వాలని కోరారు. నేను నా భర్త ప్రిన్సిపల్ కాళ్లు పట్టుకొని అడగగా సరే చూదాము అని చెప్పి చివరికి నిన్ను తొలగించారని చెప్పడం జరిగిందన్నారు. నన్ను నమ్మించి తెల్ల పేపర్ పై సంతకం చేయించుకొని, డబ్బులు డిమాండ్ చేసి నా ఉద్యోగాని తొలగించేందుకు కుట్ర చేసిన ప్రిన్సిపల్ రాఘవరావు, వార్డెన్ సుధారాణి పై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలనీ ఆలూరు పోలీసులను కోరినట్లు తెలిపింది.

# అంధులకు నూతన వస్త్రాల పంపిణీ

## గాంధీజీ, లూయీ బ్రెయిలీ లకు ఘన నివాళి

నంద్యాల జనవరి 30 (రిపబ్లిక్ న్యూస్) :
నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం, కంటి చూపు దివ్యాంగ ఉద్యోగుల సంఘం, ఐఎంఏ నంద్యాల, నంద్యాల లయన్స్ క్లబ్ సంయుక్త నిర్వహణలో గురువారం స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో గాంధీ వర్ధంతి, లూయీ బ్రెయిలీ జయంతి ఉత్సవాలలో భాగంగా అంధులకు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ జి.రామకృష్ణారెడ్డి, నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్,ఐఎంఏ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య,కంటి చూపు దివ్యాంగుల ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి ఓబులేసు పాల్గొని ప్రసంగించారు. ముందుగా గాంధీజీ,లూయీ బ్రెయిలీ చిత్రపటాలకు పూలమాలలతో నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. కంటి చూపు దివ్యాంగులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.
దివ్యాంగులకు సహకరిస్తున్న డాక్టర్ లక్ష్మీ సౌజన్య, లయన్స్ క్లబ్ సభ్యులు రవి ప్రకాష్, రామన్న, వెంకటేశ్వర్లను దివ్యాంగుల సంక్షేమ సంఘం తరఫున



గాంధీజీ ,లూయీ బ్రెయిలీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అతిధులు, నిర్వాహకులు

సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి,డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదనరావు మాట్లాడుతూ అంధత్వం అధికమించి అభివృద్ధి పథం లో నడవాలని పిలుపునిచ్చారు. కృత్రిమ మేధ సహకారంతో నూతన కంటి అద్దాలు ఇటీవల హైదరాబాదులో ఆవిష్కరించారని, వాటి సహకారంతో కంటి చూపు లేని వారు అనేక ప్రయోజనాలు పొందడానికి ఆస్కారం ఏర్పడుతుందని, వాటిని నిరుపేద అంధ కళాశాల విద్యార్థులకు ఐఎంఏ ,లయన్స్ క్లబ్ తరఫున అందజేస్తామని అన్నారు. దివ్యాంగుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కంటి చూపు దివ్యాంగుల ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి ఓబులేసు, స్పందన అంధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉద్యోగాలు సాధించిన దివ్యాంగులు నిరుద్యోగ దివ్యాంగులకు సహకారం అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. దివ్యాంగులు చదువులో, క్రీడలలో రాణించి ఉద్యోగాలు సాధించి జీవితంలో పైకి ఎదగడానికి కృషి చేయాలని అన్నారు. ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ నంద్యాల, జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా బాలికలకు నిర్వహించిన జిల్లా స్థాయి వక్తృత్వ పోటీ విజేతలకు బహుమతులు అందజేశారు. ఐఎంఏ తరఫున భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, ఐఎంఏ రాష్ట్ర మహిళా విభాగ కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య, ఐఎంఏ నంద్యాల మిషన్ పింక్ హెల్త్ అధ్యక్షురాలు డాక్టర్ అరుణకుమారి,లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, కార్యదర్శి శిరిగిరి రమేష్, నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.పి.వి. రమణయ్య, స్పందన అంధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్,సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు రవి ప్రకాష్, రామన్న, వెంకటేశ్వర్లు, కంటి చూపు దివ్యాంగుల యువజన విభాగం అధ్యక్షులు లింగస్వామి, కంటి చూపు దివ్యాంగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రగతి పద్దులకు పచ్చజెండా



- నగరపాలక సంస్థ 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్ ఆమోదం
-రూ.6.79 కోట్లు ఖర్చుకు 17 తీర్మానాలకు గ్రీన్ సిగ్నల్
- నడకబాటల మీదున్న దుకాణదారులు అద్దె చెల్లించరాదు
-సమస్యలపై పాలకవర్గం సుదీర్ఘ చర్చ -కూడళ్ళలో ఫ్లెక్సీలు ఏర్పాటు నిషేధం





**కర్నూలు ప్రతినిధి జనవరి30( రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు నగరపాలక సంస్థ 2025-2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్‌ను పాలకవర్గం ఆమోదించింది. రూ.291.67 కోట్లతో అధికారులు ప్రతిపాదిత బడ్జెట్ ప్రవేశపెట్టగా, కార్పొరేటర్లు పలు సందేహాలకు వ్యక్తం చేశారు. గురువారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక కౌన్సిల్ హాలులో మేయర్ బి.వై. రామయ్య అధ్యక్షతన బడ్జెట్, సాధారణ సమావేశం నిర్వహించారు. తొలుత జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం బడ్జెట్‌లోని అంశాలను అధికారులు చదివి వినిపించారు. మొత్తం ఆదాయం రూ.363.99 కోట్లు, ఖర్చు రూ.162.77 కోట్లు, రెవెన్యూ ఆదాయం రూ.201.22 కోట్లు, ప్రభుత్వ గ్రాంట్లు రూ.162.77 కోట్లు, మూలధన రాబడి రూ.138.69 కోట్లు, నికర మిగులు రూ.72.31 కోట్లుగా అంచన వ్యయం చూపించారు. అనంతరం సాధారణ సమావేశం నిర్వహించి, 17 అంశాలపై చర్చించి, ఆమోదం తెలిపారు. రూ.6.79 కోట్లతో వివిధ అభివృద్ధి పనుల కేటాయింపునకు పచ్చ జెండా ఊపారు.ఇక కార్పొరేటర్లు లేవనెత్తిన సమస్యలకు కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు సమాధానం ఇచ్చారు. కూడళ్ళలో బ్యానర్లు నిషేధిస్తామని, ఏర్పాటు చేసే వారిపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. మహనీయులను అందరూ గౌరవించాలని, వారి విగ్రహాలు కనబడకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం సరికాదని అన్నారు. పైగా దానివల్ల ప్రమాదం జరిగే అవకాశం సైతం ఉందన్నారు. పార్కు స్థలాల ఆక్రమణలను కట్టడి చేస్తామని, పార్కుల వద్ద ఎంట్రీ రుసుమును ప్రైవేటు వ్యక్తులు వసూలు చేయకుండా చర్యలు తీసుకుంటామన్నారు. పార్కు స్థలాల వద్ద ప్రహరీ గోడలు, బోర్డుల ఏర్పాటు చేస్తామన్నారు. వారంలోపు భారత జంతు సంక్షేమ మండలి నుండి ప్రాజెక్ట్ రికగ్నేషన్ సర్టిఫికెట్ (లైసెన్స్) వస్తుందని, వచ్చిన వెంటనే కుక్కలకు కుటుంబ సంతాన నియంత్రణ శస్త్ర చికిత్సలను ప్రారంభిస్తామన్నారు. చెత్త వాహనాలు మరమ్మతులు వేగవంతం చేస్తామన్నారు. రహదారులపై దుకాణం ఏర్పాటు చేసి, అద్దెలకు ఇస్తే సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దుకాణదారులు ఎవరికి అద్దె చెల్లించవద్దని సూచించారు. పారిశుద్ధ్య పనులు మరింత మెరుగుపరిచేందుకు మరో రెండు డోల్జర్లు కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

**ఆమోదించిన తీర్మానాలు..**

1. 15వ ఆర్థిక సంఘం 2022-2023 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 2వ విడత నిధులు రూ.15,60,12,349 ల వినియోగానికి సంబంధించి జరిగిన పనులను ధృవీకరించారు.
2. 15వ ఆర్థిక సంఘం 2023-2024వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.16,23,57,967 లతో 15 రకాల అభివృద్ధి పనులకు చేపట్టుటకు, రూపొందించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపుటకు ఆమోదం తెలిపారు.
3. 6వ వార్డు గరీబ్ నగర్, బడివీధి ప్రాంతాల్లో రూ.35 లక్షలతో రహదారులు, మురుగు కాలువలు నిర్మించుటకు ఆమోదం తెలిపారు.
4. 35వ వార్డు ఉమా మహేశ్వర నగర్ రూ.42 లక్షలతో రహదారి నిర్మాణానికి ఆమోదం తెలిపారు.
5. 37వ వార్డు శాంతి నగర్ నందు అధ్వానంగా ఉన్న రహదారులు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టుటకు రూ.50 లక్షల నిధుల మంజూరుకు ఆమోదం తెలిపారు.
6. 34వ వార్డు నిర్మల్ నగర్ నందు ఈఎల్‌యస్ఆర్ ట్యాంకు చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించుటకు రూ.27 లక్షలు మంజూరు చేశారు.
7. 39వ వార్డు బంజార కాలనీలో రహదారులు, మురుగు కాలువల నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరు చేయుటకు ఆమోదించారు.
8. చెక్‌పోస్ట్ సమీపంలో జోహారపురం రోడ్డున పెట్రోల్ పంపు ఏర్పాటుకు (జిల్లా కలెక్టర్ ద్వారా అందిన నకలు) నిర్వాహకులు వై.నర్సిరెడ్డికు నిరభ్యంతర పత్రం జారీ చేయుటకు ఆమోదించారు.
9. 3వ వార్డు సాగ్ మండి, మొఘల్ పుర, బండిమెట్ట ప్రాంతాల్లో రహదారుల సమస్య, మురుగు కాలువల నిర్మాణానికి రూ.40.00 మంజూరు చేశారు.
10. 16వ వార్డు బుధవారపేట నందు మురుగునీటి కాలువల నిర్మాణానికి రూ.18.50 లక్షలు కేటాయించారు.
11. 19వ వార్డు నాజర్ కాలనీ, మల్లికార్జున నగర్ నందు రూ.33 లక్షలతో డిస్పోసల్ డ్రైనేజీ నిర్మాణానికి రూ.33 లక్షలు మంజూరు చేశారు.
12. 20వ వార్డు బద్రినాథ్ నగర్, ధనలక్ష్మి నగర్ నందు మురుగు కాలువల సమస్య పరిష్కారానికి రూ.53.25 లక్షలు కేటాయింపు.
13. 21వ వార్డు గురుకుల పాఠశాల నుండి ప్రధాన రహదారి వరకు రూ.24.50 లక్షలతో అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి ఆమోదించారు.
14. 46వ వార్డులో నరసింహా రెడ్డి నగర్ నుండి శ్రీ కిచెన్స్ వరకు మురుగు కాలువల నిర్మాణానికి రూ.40.20 లక్షలు కేటాయించారు.
15. నగరపాలక నందు పనిచేస్తున్న 200 తాత్కాలిక పారిశుద్ధ్య కార్మికుల సేవలను జులై 31 నాటి వరకు పొడిగిస్తూ, ఒక్కొక్కరి రూ.15,000/- చొప్పున చెల్లించుటకు అగు రూ.1.71 కోట్లను మంజూరు చేశారు.
16. గత ఏడాది ఏప్రిల్ 1 నాటికి పనులు దక్కించుకుని, ప్రారంభించని 160 పనులు, 25% శాతంలోపు చేసిన 3 పనులను రద్దు చేశారు.
17. కర్నూలు నగరపాలక సంస్థ మాస్టర్ ప్లాన్ అభివృద్ధి, ఆదాయం పెంపు, తదితర సాంకేతిక పనులను చేపట్టుటకు తక్కువగా కోట్ చేసిన శ్రీవాస్త కన్సల్టెన్సీ ఏజెన్సీకు రూ.94.40 లక్షలతో పనులు అప్పగించేందుకు అనుమతి ఇచ్చారు.

## కర్నూలు రవాణా శాఖ కార్యాలయంలో
# రోడ్డు భద్రత అవగాహన సదస్సు

**ఎంవిఐ, ఎస్ నాగరాజు నాయక్,**





**కర్నూల్లో ప్రతినిధి జనవరి 30 (రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు జిల్లా, కర్నూలు మండలం, బి తాండ్రపాడు లోని రవాణా శాఖ కార్యాలయంలో 36 వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంతకుమారి, ఆదేశాల మేరకు. ఆర్టీవో భరత్ చావన్ ఆధ్వర్యంలో శుక్రవారం రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు ఎస్ నాగరాజు నాయక్, ఎం వి సుధాకర్ రెడ్డి లు మాట్లాడుతూ జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు జరగబోయే రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రహదారి భద్రతలో తీసుకోవలసిన జాగ్రత్తలపై వాహనాదారులకు సూచనలను తెలియజేశారు. డ్రైవింగ్ లైసెన్స్ మరియు ఎల్ఎల్ఆర్, వాహనల ఫిట్నెస్ సర్టిఫికెట్ కోసం రవాణా శాఖ కార్యాలయం కు వచ్చిన వాహనాదారులకు డ్రైవర్లకు రోడ్డు భద్రత పై అవగాహన గూర్చి తెలియజేస్తూ, ద్విచక్ర వాహనదారులు లైసెన్స్ కలిగి ఉండి మోటార్ సైకిల్ నడుపుతున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు లైసెన్స్ కలిగి ఉండి తప్పనిసరిగా సీట్ బెల్ట్ ను ధరించాలి, మద్యం సేవించి వాహనాలు నడపరాదు. అతివేగం రేష్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమన్నారు. ముఖ్యంగా వాహనదారులు డ్రైవర్లు సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం ఎంతో ప్రమాదకరమన్నారు. వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఆర్ సి బుక్, ఇన్సూరెన్స్, పొల్యూషన్, సర్టిఫికెట్ తప్పనిసరిగా వాహంలో ఉంచుకొని వాహనాలు నడపాలని ఇన్స్పెక్టర్లు తెలియజేశారు. ఆటో రిక్షా డ్రైవర్లు పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులను ఎక్కించరాదనీ ఆటో డ్రైవర్లకు తెలిపారు. ఆటో డ్రైవర్లు ప్రయాణికుల పట్ల మర్యాదగా నడుచుకోవాలని సూచించారు. అనంతరం వాహనదారులు మరియు డ్రైవర్లతో రహదారి భద్రత నియమాలు పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు ఎస్ నాగరాజ నాయక్, ఎంవి సుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు వి బాబు కిషోర్, ఎన్ గణేష్ బాబు, ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్ విజయ భాస్కర్ చలపతి మరియు హోంగార్డులు వాహనదారులు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తుల ఆహ్వానం

## జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం లి., కర్నూలు.



**కర్నూలు ప్రతినిధి జనవరి 30 (రిపబ్లిక్ న్యూస్)** 2024-25 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బి.సి. కార్పోరేషన్, ఇబిసి, కమ్మ, రెడ్డి, ఆర్య వైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ మరియు కాపు (కాపు, బలిజ, తెలగ మరియు ఒంటరి) కార్పోరేషన్లకు సంబంధించిన లబ్దిదారులకు బిసి కార్పోరేషన్, కర్నూలు వారి ద్వారా వివిధ పథకముల ద్వారా సబ్సిడీ మంజూరు చేయుటకు దరఖాస్తుదారులు %ఉూూాదీవీమీ% ద్వారా వారి పేరును %శీఅశ్రీఱఅవ% లో నమోదు చేసుకొనుటకు తేదీ 30.01.2025 నుండి 07.02.2025 వరకు అవకాశం కల్పించబడినది.

బి.సి. కార్పోరేషన్, ఇబిసి, కమ్మ, రెడ్డి, ఆర్య వైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ మరియు కాపు (కాపు, బలిజ, తెలగ మరియు ఒంటరి) కార్పోరేషన్ల ద్వారా సబ్సిడీ ఋణముల మంజూరుకు నియమ నిబంధనలు :.ი

21 నుండి 60 సం. ల మధ్య వయసు గలవారు బి.సి. మరియు ఇబిసి లు అర్హులు. కాపు (కాపు, బలిజ, తెలగ మరియు ఒంటరి) వారికి 21 నుండి 50 సం. ల మధ్య వయసు గలవారు అర్హులు తెల్ల రేషన్ కార్డు, కుల ధృవీకరణ పత్రం మరియు ఆధార్ కార్డు తప్పనిసరిగా కలిగి యుండవలెను. ఒక కుటుంబము యొక్క తెల్ల రేషన్ కార్డు నందు ఒక్కరు మాత్రమే లబ్ది పొందుటకు అర్హులు.వ్యవసాయ సంబంధ కార్యక్రమాలు, పరిశ్రమలు, చిన్న తరహా వ్యాపారము, సేవలు, రవాణా విభాగము వంటి సెక్టార్లకు సంబంధించిన యూనిట్లకు సబ్సిడీ మంజూరు చేయబడును.

పై తెల్పిన విధంగా అర్హతలున్న వారు https://apob-mms.apcfss.in వెబ్ సైట్ (ఆన్ లైన్) నందు తేదీ తేదీ 30.01.2025 నుండి 07.02.2025 పేర్లను %APOBMMS% వెబ్ సైట్ నందు నమోదు చేసుకోవలసినదిగా ఇందుమూలముగా తెలియజేయడమైనది.

# బాల్యవివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమిష్టి కృషి చేయండి.!

**-స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంచాలకులు వేణుగోపాల్ రెడ్డి.**

**బాలికల ఆరోగ్యాన్ని పరిరక్షించండి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



**నంద్యాల, జనవరి 30 (రిపబ్లిక్ న్యూస్)** జిల్లాలో బాల్య వివాహాల నియంత్రణకు అన్ని ప్రభుత్వ శాఖలు సమిష్టి కృషితో నియంత్రించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంచాలకులు వేణుగోపాల్ రెడ్డి సూచించారు. గురువారం నంద్యాల పట్టణం ఎన్జీఓస్ కాలనీలోని కోఆపరేటివ్ ఫంక్షన్ హాల్ లో బాల్యవివాహాల నియంత్రణ, కిషోర్ వికాసం, మిషన్ వాత్సల్య తదితర కార్యక్రమాలపై అన్ని శాఖలతో వర్క్ షాప్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, యూనిసిఫ్ బాలల రక్షణ అభివృద్ధి అధికారి మురళీకృష్ణ, ఆర్డీవోలు, అన్ని శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ సంచాలకులు వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల జిల్లాను బాల్యవివాహాల రహిత జిల్లాగా మార్చేందుకు స్త్రీ శిశు సంక్షేమ శాఖతో పాటు అన్ని శాఖలు సమిష్టిగా సమర్థవంతంగా కృషి చేస్తేనే సాధ్యమవుతుందన్నారు. జిల్లాలో బాల్య వివాహాలు, టీనేజ్ ప్రెగ్నెన్సీ అధికంగా ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని జిల్లాలలో వర్క్ షాప్ లు నిర్వహించి బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యసాధనకు ప్రధాన అడ్డంకిగా ఉన్న బాల్య వివాహాల నియంత్రణ, టీనేజ్ ప్రెగ్నెన్సీని అరికట్టాలన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్థాపించబడి 50 సంవత్సరాలు అయినప్పటికీ కొరతగా వున్న మౌలిక సదుపాయాలను సమకూర్చుకుంటూ ప్రతి అంగన్వాడి కేంద్రంలో టాయిలెట్లు, త్రాగునీరు, విద్యుత్ పరికరాలు, తదితర మౌలిక వసతుల కొరకు 52 కోట్లు విడుదల చేసి పూర్తి చేశామన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా బలవర్ధకమైన పౌష్టిక ఆహారాన్ని చంటి పిల్లలకు, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అందిస్తున్నామన్నారు. మిషన్ వాత్సల్యలో భాగంగా 8 నుంచి 14 సంవత్సరాలు లోపు పిల్లల వరకు ఎలాంటి ఇబ్బందులు లేవని 15 నుంచి 17 సంవత్సరాలలోని కిశోర బాలికలు చదువు మధ్యలోనే మానేయడం కారణంగా అతి పిన్నవయసులోనే పెళ్లిళ్లు జరిగి ఆరోగ్య సమస్యలను కొని తెచ్చుకుంటున్న నేపథ్యంలో అరికట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం సంతోషంగా ఉంటుందని తద్వారా పిల్లలు కూడా ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. బాల్యవివాహాలలో జరిగే అనార్థాలపై తల్లిదండ్రులకు సంపూర్ణ అవగాహన కల్పించడంతోపాటు చట్ట వ్యతిరేక చర్యల కింద రెండు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధిస్తారన్న విషయాన్ని విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. సామాజిక కార్యక్రమం కింద బాల్యవివాహాల నియంత్రణకు అంకితభావంతో పని చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ బాల్యవివాహాల నియంత్రణకు రెవెన్యూ, పోలీస్, మెడికల్ అండ్ హెల్త్ , స్త్రీ శిశు సంక్షేమం శాఖలు ప్రధాన బాధ్యతగా తీసుకోవాలన్నారు.

### శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో

## ఘనంగా ఇన్నోక్వెస్ట్ 2 కె 25 ఇన్స్పైరింగ్ మైండ్స్, ట్రాన్స్ ఫార్మింగ్ వరల్డ్స్ కార్యక్రమం



పాణ్యం జనవరి29,రిపబ్లిక్ న్యూస్
మండలంలోని శాంతిరామ్ విద్యార్థులలో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు, పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించేందుకు నిర్వహించబడింది.సెమినార్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా. సుబ్రమణ్యం, పరిశోధన అభివృద్ధి విభాగ డీన్ డా. సౌమ్య, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా. ఫారూక్, మరియు కార్యక్రమ కోఆర్డినేటర్ %వీం.వీ%. శర్మిలా దేవి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో, ఇన్నోవేషన్ ఇన్క్యుబేషన్ సెంటర్ ను పరిచయం చేసింది. ఈ కేంద్రం స్టార్టప్లు, పరిశోధకులు మరియు నూతన ఆవిష్కరణలు మద్దతు ఇవ్వడం కోస%శీ% మెంటార్షిప్, ఫండింగ్ సహాయం, మరియు అధిక ప్రమాణాల మౌలిక సదుపాయాలు అందించడానికి ఏర్పాటు చేయబడింది. ప్రిన్సిపాల్ డా. సుబ్రమణ్యం ముఖ్య అతిథిగా పాల్గొని, ఈ సెంటర్ ద్వారా సాంకేతిక అభివృద్ధి మరియు ఆర్థిక వృద్ధి సాధించడంపై నొక్కి చెప్పారు. ప్రిన్సిపాల్, ఈ కేంద్రం పరిశోధన మరియు నూతన ఆవిష్కరణలు అభివృద్ధి చెందడానికి ప్రేరణ ఇవ్వడం, పరిశ్రమలతో సహకారం పెంచడం, మరియు మానవ వనరుల జ్ఞానాన్ని పెంచడం ప్రధాన ఉద్దేశ్యమని చెప్పారు.ఈ కార్యక్రమంలో మొత్తం 44 స్టూడెంట్ బృందాలు పాల్గొని తమ వినూత్న ఆలోచనలను ప్రదర్శించాయి. ఉత్తమంగా ఎంపికైన బృందాలకు 1వ, 2వ, 3వ బహుమతులు అందించగా, మిగిలిన విద్యార్థులకు పాల్గొన్నందుకు సర్టిఫికేట్లుఎంపికైన బృందాలకు 1వ, 2వ, 3వ బహుమతులు అందించగా, మిగిలిన విద్యార్థులకు పాల్గొన్నందుకు సర్టిఫికేట్లు అందజేశారు.విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు, పరిశోధన మరియు ఆవిష్కరణలకు మార్గదర్శకంగా నిలిచే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించబడిందని కళాశాల అధికారులు తెలిపారుఎంపికైన బృందాలకు 1వ, 2వ, 3వ బహుమతులు అందించగా, మిగిలిన విద్యార్థులకు పాల్గొన్నందుకు సర్టిఫికేట్లు అందజేశారు.విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు, పరిశోధన మరియు ఆవిష్కరణలకు మార్గదర్శకంగా నిలిచే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించబడిందని కళాశాల అధికారులు తెలిపారు

# కేంద్ర మంత్రులకు తప్పిన ప్రమాదం



హైదరాబాద్, **జనవరి 30 (రిపబ్లిక్ న్యూస్)** ఏపీ పర్యటనకు వచ్చిన కేంద్రమంత్రులకు తృటిలో ప్రమాదం తప్పింది. విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మిక, ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపేందుకు వచ్చిన వారికి దారిలో ఊహించని ప్రమాదం ఎదురైంది. విశాఖ షీలానగర్‌లో మంత్రులు ప్రయాణిస్తున్న కాన్వాయ్‌లో మూడు వాహనాలు ఒకదానితో మరొకటి ఢీకొన్నాయి. ఎనిమిది వాహనాల కాన్వాయ్‌లో మూడు కార్లు ఢీ కొట్టడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో మూడు కార్లు దెబ్బతిన్నాయి. మాజీ ఎంపీ జీవీఎల్ కారు ధ్వంసమైంది. అయితే ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది జీవీఎల్ కారును పక్కకు తీశారు. అనంతరం విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రమంత్రులు వెళ్లారు. విషయం తెలుసుకున్న పోలీసుల సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఘటనపై కేసు నమోదు చేసింది.

# రాష్ట్రంలో అదుపులో శాంతి భద్రతలు

### డీజీపీ ద్వారక తిరుమల రావు



అమరావతి **జనవరి 30 (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని ఏపీ డీజీపీ ద్వారక తిరుమల రావు తెలిపారు. ఏడు నెలలుగా ఏపీ డీజీపీగా పని చేస్తున్నానని.. 35 ఏళ్లుగా పోలీస్ సేవలు సంతృప్తికరంగా అందించాను అనే తృప్తి తనకు ఉందని చెప్పారు. గురువారం డీజీపీ కార్యాలయంలో ద్వారక తిరుమలరావు మీడియా సమావేశం నిర్వహించారు. తాను రిటైర్ అవుతున్న సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. తాను సంతృప్తికరంగా సర్వీసును ముగిస్తున్నానని అన్నారు. సైబర్ క్రైమ్ తప్ప మిగతా వాటిలో నిందితులను గుర్తిస్తున్నామని అన్నారు సైబర్ క్రైమ్ తప్ప అన్నీ కంట్రోల్‌లో ఉన్నాయని చెప్పారు. వరదల సమయంలో కూడా పోలీసులు మెరుగైన సేవలు అందించారని గుర్తుచేశారు. టెక్నాలజీని అందిపుచ్చుకుని ముందుకు వెళ్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల నేరాల రేటు తగ్గిందని చెప్పారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు 9.5 శాతం తగ్గాయన్నారు. రోడ్డు సేఫ్టీపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయన్నారు. సీసీ కెమెరాలను ప్రజల భాగస్వామ్యంతో కలిసి ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఇప్పటి వరకు 25 వేల కెమెరాలు ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. మార్చి 31వ తేదీ నాటికి లక్ష కెమెరాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. డ్రోన్స్‌ను కూడా దాతల సాయంతో అన్ని ప్రాంతాల్లో అందుబాటులోకి తెచ్చే యత్నం చేస్తున్నామని చెప్పారు. ఏపీ, తెలంగాణలో ఉన్న ఫింగర్ ప్రింట్ వ్యవస్థ ముందుందని ఏపీ డీజీపీ ద్వారక తిరుమల రావు పేర్కొన్నారు.

# వక్ఫ్ చట్ట సవరణ ను వ్యతిరేకించాలి

## ప్రజలే రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి -ఆవాజ్ కమిటీ పిలుపు

**కర్నూలు ప్రతినిధి**
**జనవరి 30 (రిపబ్లిక్ న్యూస్)**

వక్ఫ్ గత పార్లమెంటులో వక్ఫ్ చట్ట సవరణ కై జాయింట్ పార్లమెంటరీ కమిటీ ని నియమిస్తూ సవరణలపై అభ్యంతరాలు అభిప్రాయాలు సేకరించి ప్రజాస్వామ్యబద్ధంగా పార్లమెంటుకు ప్రజల, ప్రజా సంఘాల అభిప్రాయాలను సమర్పించవలసిన జెపిసి ఏకపక్ష ధోరణితో ప్రజల అభిప్రాయాలను, ప్రతిపక్ష పార్టీల అభిప్రాయాలను, త్రోసిపారాయ రాదాని, తమ ఏకపక్ష విధానాల తో వక్ఫ్ చట్ట సవరణకై ప్రతిపాదనలు పంపడం వలన, కేంద్ర ప్రభుత్వం అనుకున్నదే అమలు జరుపుకునేలా ఉన్నాయని, అవాజ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. ఏ సుభాన్ ,రాష్ట్ర కమిటీ సభ్యులు, మొహమ్మద్ షరీఫ్, పీ ఇక్బాల్ హుస్సేన్ లు అన్నారు. పార్లమెంటులో ప్రవేశపెట్టిన అంశాలను యధాతథంగా ఉంచారని అన్నారు. వక్ఫ్ కౌన్సిల్ బోర్డులో ముస్లిం యే తరులను సభ్యులుగా చేర్చడం ,వక్ఫ్ ఆస్తుల ను సర్వే కమిషన్కు బదులుగా, కలెక్టర్ సర్వే చేసేందుకు వీలు కల్పించడం. వక్ఫ్ ట్రిబునల్ నిర్ణయాలను హైకోర్టులో సవాలు చేసేందుకు అనుమతించడం వంటి కీలక మార్పులను బిల్లులో ప్రవేశపెట్టారు. వక్ఫ్ ఆస్తులను ఉపయోగిస్తున్న వారి విషయంలో జోక్యం




చేసుకోకూడదు అని అనడం అంటే ఆక్రమణదారులను రక్షణ కల్పించడం తప్ప మరొకటి కాదని వారు ఘాటుగా విమర్శించారు .వక్ఫ్ భూములు, ఆస్తులు ఏ సామాజిక వర్గం కోసమైతే ఇవ్వబడ్డాయో, ఆ సామాజిక వర్గానికి తీరని నష్టాన్ని చేయడమే అని వారన్నారు. జెయింట్ పార్లమెంటరీ కమిటీ లోగల సభ్యుల అభిప్రాయాలను మొత్తముగా త్రోచేయడం ఎన్ డి ఏ కూటమి సభ్యుల ప్రతిపాదనలు ఆమోదించడం, ద్వారా రాజ్యాంగాన్ని ,ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ హక్కులను ఉద్దేశపూర్వకంగానే, ఉల్లంఘించారని, ఎస్ ఏ సుభాన్ పి ఇక్బాల్ హుస్సేన్,మొహమ్మద్ షరీఫ్ లు అన్నారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టసవరణ కావడం ద్వారా ముస్లిం మైనార్టీల ,ఆ సామాజిక తరగతుల విద్య, ఉపాధి ,ఉద్యోగ ,ధార్మిక కార్యక్రమాలను, వారి అభివృద్ధిని అడ్డుకోవడమే అని అన్నారు. రాజ్యాంగ సవరణల ద్వారా, నియంతృత్వ పాలన శాశ్వతపరచుకోవాలని తపన తప్ప దేశ ప్రజలకు శ్రేయస్కరమైన పాలన అందించాలని ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదని వారన్నారు. దేశ ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను స్వేచ్ఛను హాని కలిగించే చట్టాల వల్ల రాజ్యాంగ మూల స్వభావమే మార్పుకు గురవుతుందని. రాజ్యాంగాన్ని దేశ ప్రజలు హక్కులను ప్రజలే ఐక్యంగా ఉద్యమించి కాపాడుకోవాలని వారన్నారు. మతాల మధ్య కులాల మధ్య తలుపులు పెట్టడమే తప్ప ఈ దేశంలో ఉన్న మెజార్టీ ప్రజల నిరుద్యోగం నిర్మూలన.ఉపాధి ఉద్యోగ కల్పన ఆర్థిక సాంఘిక అభివృద్ధి కై. మహిళల రక్షణ కై కేంద్ర ప్రభుత్వం పనిచేయాలని వారు కోరారు నిష్ప్రయోజనకరమైన చట్టాల వల్ల కొంతకాలం ప్రజలను అణచవచ్చు గాని చైతన్యవంతమైన ప్రజలు పాలకుల మోసాల గ్రహించి. దైనా దీ న జీవితంలో కుటుంబ పోషణ కు ఎన్నో కష్టాలు పడవలసి వస్తుందని గ్రహించిన కేంద్ర ప్రభుత్వ కుట్రలు కుతంత్రాలను ఎదిరించాలని ప్రజలను ప్రజాస్వామ్య వాదులను భారత రాజ్యాంగ ప్రేమికులను కోరారు.

# మహానంది అభివృద్ధి కోసం నూతన మాస్టర్ ప్లాన్

- **అన్యాక్రాంతం అయిన భూములను స్వాధీనం చేసుకుంటాం**
- **ఆ భూముల్లో నిర్మాణాలు ఆపండి**
- **తమ్మడపల్లె కాశీ విశ్వేశ్వర ఆలయ అభివృద్ధికి రూ. 1.50 కోట్లు**
- **కూటమి ప్రభుత్వం తోనే రాష్ట్ర అభివృద్ధి**
- **శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి**





**మహానందిజనవరి 30 (రిపబ్లిక్ న్యూస్):**
రాబోయే భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని మహానంది దేవస్థానం అభివృద్ధికి సుమారు రూ. 600 కోట్లతో చేపట్టాల్సిన పనులతో నూతన మాస్టర్ ప్లాన్ రూపొందించామని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి తెలిపారు. మహానందికి గురువారం వచ్చిన ఆయన ముందుగా శ్రీ కామేశ్వరీ దేవి సహిత శ్రీ మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేపట్టారు. ఆలయ ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం స్థానిక అలంకార మండపంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డికి స్వామి అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు అందించి వేద పండితులు ఆశీర్వచనం చేశారు. అనంతరం ఆయన మహానంది నుంచి వ్యవసాయ కళాశాల వరకు రూ. 7.48 కోట్లతో మూడు కిలోమీటర్ల మేరకు తారురోడ్డు నిర్మాణం, పాలేరు వాగుపై వంతెన నిర్మాణాల కోసం భూమి పూజ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవస్థానం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి మాట్లాడుతూ శ్రీశైలం తరహాలో మహానంది దేవస్థానంలో రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. కేంద్రప్రభుత్వ పథకం 'ప్రసాద్ స్కీం' ద్వారా నిధులు తెప్పించినందుకు కృషి చేస్తామన్నారు. తద్వారా టూరిజం సర్క్యూట్ గా అభివృద్ధి చేస్తామన్నారు. మహానందీశ్వరస్వామి దేవస్థానానికి 262 ఎకరాల భూములున్నాయన్నారు. వాటిలో నంద్యాల, కొత్తపల్లె, బిల్లలాపురం గ్రామాల పరిధిలో సుమారు 65 ఎకరాల భూములు అన్యాక్రాంతం అయ్యాయని, వాటిని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి నేతలు ఆలయ భూముల అన్యాక్రాంతంపై ఏమాత్రం దృష్టి సారించి లేదని విమర్శించారు. ఆలయ ఆస్తులను కాపాడాల్సింది పోయి ఇనాం సర్వీస్ కింద ఇచ్చిన భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు తీసుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

### మహానంది అభివృద్ధికి నూతన మాస్టర్ ప్లాన్

శ్రీశైలం తరహాలో మహానంది ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తెలిపారు. అందుకు అనుగుణంగా రాబోయే భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని నూతన మాస్టర్ ప్లాన్ రూపొందించామన్నారు. రోజురోజుకు మహానంది ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతుందని, భక్తుల సౌకర్యం కోసం అవసరమైన వసతి గృహాలను నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఇప్పటికే రూ. 10.50 కోట్లతో వసతి గృహాల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. వీటితో పాటు భక్తులకు సదుపాయాలు కల్పించడంలో భాగంగా డార్మెటరీలు, మరిన్ని వసతి గృహాలు నిర్మిస్తామన్నారు. మహానంది ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించామని, త్వరలో మహానంది ఆలయానికి రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వస్తున్నట్లు చెప్పారు. అందరి అభిప్రాయాలు స్వీకరించి ఆలయ అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

### ఆ పొలంలో జరుగుతున్న నిర్మాణాలు ఆపండి

బుక్కాపురం గ్రామ సమీపంలోని సర్వే నెంబరు 26లో జరుగుతున్న ఆలయ నిర్మాణాన్ని వెంటనే ఆపాలని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి తహసీల్దార్ రమాదేవిని ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద రోడ్డు నిర్మాణ ప్రారంభోత్సవం అనంతరం ఆయన తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని రెవెన్యూ అధికారులతో వివిధ అంశాలపై మాట్లాడారు. బుక్కాపురం సమీపం వద్ద ప్రభుత్వ భూమిలో ఆలయం పేరుతో జరుగుతున్న నిర్మాణాలను వెంటనే ఆపాలని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమాల్లో కేసీ కెనాల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, మండల నాయకుడు బుడ్డారెడ్డి శ్రీనివాసరెడ్డి, ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి, ఏఈఓ ఎరమల మధు, సూపరింటెండెంట్ అంబటి శశిధర్ రెడ్డి, జడ్పీటీసీ కేవీఆర్



మహేశ్వరరెడ్డి, ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని, మాజీ ఎంపీపీ నాగభూపాల్ రెడ్డి, టీడీపీ నాయకులు నరాల మౌళీశ్వరరెడ్డి, మహానంది దేవస్థానం మాజీ ధర్మకర్త గంగిశెట్టి మల్లికార్జున రావు, టిడిపి మండల అధ్యక్షుడు ఉల్లి మధు, మండల నాయకులు శ్యామల జనార్దన్ రెడ్డి, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మాజీ మెంబర్ రవి స్వామి, మహానంది టిడిపి నాయకులు రామచంద్రుడు, పటాల శ్రీను, కైలాష్, తోట కిట్టు, ఐటీడీపీ పెద్ది నాగ శేఖర్, అబ్బీపురం హరిప్రసాద్ రెడ్డి, నందిపల్లె ఈశ్వర్ రెడ్డి, మహిళా నాయకులు దొంతు సాయి లక్ష్మీ, మూలస్థానం ఉమాదేవి, బీకే సరోజమ్మ, నాయకులు లక్ష్మీనారాయణ గౌడ్, , సుదర్శన్ రెడ్డి, రాజు, గోపవరం భాష్యం రాముడు గౌడ్, మాజీ ధర్మకర్త వీరభద్రుడు, గాజులపల్లె మహేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ఏఐ స్టార్టప్ డీప్‌సీక్ దూకుడు

## ఇంటర్నెట్‌కు అనుసంధానిస్తున్నట్లు అనుమానం - ఇజ్రాయిల్ సైబర్ సెక్యూరిటీ సంస్థ విజ్ వెల్లడి

**న్యూఢిల్లీ, జనవరి 30 (రిపబ్లిక్ న్యూస్)**
చైనాకు చెందిన ఏఐ స్టార్టప్ డీప్‌సీక్ దూకుడు కొనసాగుతోంది. చాట్‌జిపిటి ని మించి దూకుడు కనిపిస్తోంది. దీంతో ప్రపంచం షేక్ అవుతోంది. చైనా టెక్నాలజీకి ప్రపంచ టెక్కీలంతా ఆశ్చర్యపోతున్నారు. అభినందిస్తున్నారు. ఈ క్రమంలో ఆర్1 మోడల్ విడుదలతో మొత్తం ఇండస్ట్రీనే షేక్ చేస్తోంది. ఈనేపథ్యంలోనే ఆ సంస్థకు సంబంధించిన కీలక విషయాలను ఇజ్రాయెల్ కు చెందిన సైబర్ సెక్యూరిటీ సంస్థ విజ్ పేర్కొంది. డీప్‌సీక్ చాలా సున్నితమైన డేటాను ఓపెన్ ఇంటర్నెట్‌కు చేరుస్తున్నట్లు గుర్తించామని విజ్ తెలిపింది. 'దాదాపు ఒక మిలియన్‌కు పైగా లైన్ల డేటాను డీప్‌సీక్ సురక్షితంగా స్టోర్ చేయకపోవడంతో ఆ సమాచారం బయటకు వచ్చింది. వాటిలో డిజిటల్ సాఫ్ట్‌వేర్ కీస్, యూజర్ల చాట్ లాగ్స్ సైతం ఉన్నాయి. ఆ సంస్థ నుంచి చాలా సున్నితమైన డేటా ఓపెన్



ఇంటర్నెట్‌కు చేరిన విషయాన్ని గుర్తించాం' అని విజ్ బుధవారం తన బ్లాగ్ పోస్టులో పేర్కొంది. ఈ విషయంపై తన సంస్థ వారిని అప్రమత్తం చేసిన గంటలోనే డీప్‌సీక్ డేటాను భద్రపరిచిందని విజ్ సహ వ్యవస్థాపకులు అమీ లుత్వాక్ తెలిపారు. అంతేకాక.. ఇది కనుగొనడం చాలా సులభతరమన్నారు. ఇక, విజ్ సంస్థ పేర్కొన్న విషయాలపై డీప్‌సీక్ ఇప్పటివరకు స్పందించలేదు. చైనాలోని హాంగ్జౌకు చెందిన ఏఐ రీసెర్చ్ సంస్థ డీప్‌సీక్. చైనాలోని ప్రముఖ యూనివర్సిటీల నుంచి గ్రాడ్యుయేట్లతో ఓ బృందాన్ని ఏర్పాటుచేసుకున్న ఈ సంస్థ.. తాజాగా ఆర్1 పేరిట ఏఐ మోడల్‌ను ఆవిష్కరించింది. ఇది పూర్తిగా ఉచితం. పూర్తి అడ్వాన్స్ ఏఐ మోడల్‌ను ఇలా పూర్తిగా ఉచితంగా అందిస్తుండడం విశేషం. దీన్ని వాడినవారు ఇతర ఏఐ మోడళ్లను కంపేర్ చేస్తూ.. మెరుగైన పనితీరు కనబరుస్తోందంటూ సోషల్‌మీడియాలో పోస్ట్ చేయడంతో డీప్‌సీక్ ఒక్కసారిగా ప్రాచుర్యంలోకి వచ్చింది. యాపిల్ యాప్ స్టోర్‌లో ఇప్పటికే అగ్రస్థానంలోకి చేరిన ఈ యాప్.. గూగుల్ ప్లేస్టోర్‌లోనూ నంబర్.1 స్థానంలో నిలిచింది. అమెరికాలోనే కాకుండా దాదాపు 51 దేశాల్లో డీప్‌సీక్ ప్లే స్టోర్‌లో అగ్రస్థానంలో ఉందని యాప్‌ఫిగర్స్ సంస్థ చెబుతోంది.

ప్రజా రిపబ్లిక్



# శృతిని పెళ్లి చేసుకోమంటున్న ఫ్యాన్స్



కమల్ హాసన్ వారసురాలిగా సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టిన శృతి హాసన్ గురించి కొత్తగా పరిచయం చేయనక్కర్లేదు. తండ్రి వల్ల ఇండస్ట్రీలోకి వచ్చినప్పటికీ అమ్మడు తనకంటూ ప్రత్యేక గుర్తింపు దక్కించుకుంది. కెరీర్ మొదట్లో ఫ్లాపులతో ఇబ్బంది పడ్డ శృతి తక్కువ టైమ్ లోనే సౌత్ లో మంచి హీరోయిన్ గా పేరు తెచ్చుకుంది. మొన్న జనవరి 28న శృతి పుట్టినరోజు. ఈ ఇయర్ శృతి 39వ సంవత్సరంలోకి అడుగుపెట్టింది. తనకు బర్త్ డే విషెస్ తెలిపిన ఫ్యాన్స్ కు, వెల్ విషర్స్ కు శృతి ఈ సందర్భంగా థ్యాంక్స్ తెలియచేస్తూ ఓ నోట్ ను రిలీజ్ చేసింది. ఆ నోట్ లో 2025 మెమరబుల్ ఇయర్ అని, నేను దాన్ని ఫీలవుతున్నానని శృతి ఈ సందర్భంగా తెలిపింది. కోలీవుడ్ సూపర్ స్టార్ రజినీకాంత్, లోకేష్ కనగరాజ్ కలయికలో తెరకెక్కుతున్న కూలీ సినిమాలో శృతి కీలక పాత్రలో నటిస్తోంది. ఈ సినిమా సెట్స్ లోనే కూలీ చిత్ర యూనిట్ తో కలిసి శృతి తన పుట్టినరోజును సెలబ్రేట్ చేసుకుంది. కూలీ కాకుండా తన చేతిలో ట్రైన్ అనే మరో తమిళ సినిమాతో పాటూ సలార్2లో కూడా శృతి నటించనుంది. 2025 మెమొరబుల్ ఇయర్ అని థాంక్స్ నోట్ లో చెప్పిన శృతికి కొంతమంది ఆమె ఫ్యాన్స్, ఈ ఇయర్ ను మరింత మెమొరబుల్ చేయడానికి పెళ్లి చేసుకోమని చెప్పారు. 40వ సంవత్సరంలోకి అడుగుపెట్టే లోపే పెళ్లి చేసుకోమని శృతికి ఆమె ఫ్యాన్స్ సలహాలు ఇస్తున్నారు. కానీ తనకు పెళ్లి మీద పెద్దగా నమ్మకం లేదని శృతి గతంలోనే తెలిపింది.

# పాన్ కార్డులో మార్పులు చేయాలి

## : విజయ్ సేతుపతి



పాన్ కార్డులో మార్పులు చేయాలని కేంద్రానికి నటుడు విజయ్ సేతుపతి విజ్ఞప్తి చేశారు. పాన్ కార్డు సమాచారాన్ని తమిళంలోనూ అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. తాజాగా జరిగిన ఓ ఈవెంట్‌లో పాన్ కార్డులో మార్పులపై మాట్లాడారు. పాన్ కార్డుకు సంబంధించిన సమాచారం, అప్‌డేట్‌లను తమిళంలో అందుబాటులో ఉంచాలని కోరారు. ప్రజలకు అర్ధమయ్యే భాషలో ఉంటే సమస్యలను మరింత తేలిగ్గా పరిష్కరించుకోవచ్చని విజయ్ సేతుపతి తెలిపాడు. పాన్‌కార్డు సంబంధించిన సమాచారం బహుళ బాషల్లో ఉండాలని ఆయన విన్నవించారు. ప్రస్తుతం పాన్ కార్డు వివరాలు హిందీ, ఇంగ్లీష్ బాషల్లో మాత్రమే ఉన్నాయని వివరించారు. ఈ రెండు భాషలు రానివారు పాన్ కార్డు అప్‌డేట్‌ల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాన్ కార్డు వైబ్‌బైట్‌లో తమిళంలో సమాచారం ఉంటే తమిళులకు అర్థమవుతుందన్నారు. విజయ్ సేతుపతి నటించిన విడుదల 2 సినిమా విడుదల కానుంది. వెట్రిమారన్ దర్శకత్వంలో విజయ్ సేతుపతి నటిస్తున్నారు. విడుదల పార్ట్ 1కి కొనసాగింపుగా తీస్తున్నారు.

# బాలీవుడ్ కు సౌత్ స్టార్స్ అవసరం ఉంది

## : రెజీనా



తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం, హిందీ భాషల సినిమాలలో నటించిన రెజీనా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకుంది. పలు ఐటెం సాంగ్స్ లో కూడా రెజీనా మెరిసింది. సినిమాలతో పాటు వెబ్ సిరీస్ లలో కూడా నటిస్తోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ బాలీవుడ్ పై షాకింగ్ కామెంట్స్ చేసింది. బాలీవుడ్ కు ప్రస్తుతం సౌత్ స్టార్స్ అవసరం ఉందని రెజీనా సంచలన వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం బాలీవుడ్ కు అంతకు మించి వేరే ఆప్షన్ లేదని చెప్పింది. గతంలో ఉన్న పరిస్థితులు ఇప్పుడు లేవని... దక్షిణాదికి చెందిన యాక్టర్లకు గతంలో బాలీవుడ్ అవకాశం దొరకడం కష్టంగా ఉండేదని... సౌత్ నుంచి వచ్చే వారికి అక్కడ ఛాన్సులు ఉండేవి కాదని తెలిపింది. భాషా పరమైన ఇబ్బందులు కూడా దానికి ఒక కారణం కావచ్చని చెప్పింది. కరోనా తర్వాత పరిస్థితి మారిపోయిందని రెజీనా తెలిపింది. దక్షిణాది స్టార్స్ కు బాలీవుడ్ లో కూడా అవకాశాలు ఇస్తున్నారని చెప్పింది. వారి చిత్రాలను ఎక్కువ మంది ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లేందుకు దక్షిణాది యాక్టర్లను తీసుకోవడం వారికి అవసరంగా మారిందని తెలిపింది.

# వ్వాటే స్టయిల్ జగ్గూభాయ్



ఫ్యామిలీ ఆడియెన్ మెచ్చే హీరోగా జగపతిబాబు కొన్నేళ్ల పాటు టాలీవుడ్‌లో రాణించారు. కథానాయకుడిగా శోభన్ బాబు వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేసిన జగపతి కొన్ని వరుస ఫ్లాపుల కారణంగా హీరోయిజాన్ని వదిలి విలన్ పాత్రల వైపు మొగ్గు చూపారు. ఆ సమయంలో అతడి బ్యాడ్ స్క్రిప్ట ఎంపికల గురించి చాలా చర్చ సాగింది. అయితే అతడు విలన్ గా, సహాయ నటుడిగా అద్భుతంగా రాణించారు. తన సంచలనాత్మక నిర్ణయంతో అందరిలో స్ఫూర్తిని నింపారు. ఉన్నది ఉన్నట్టు ముక్కు సూటిగా మాట్లాడేందుకు, తన తప్పుల్ని ఒప్పుకునేందుకు జగపతిబాబు ఏనాడూ వెనకాడడు. సూటిగా ఉన్నదున్నట్టు చెప్పడం ఆయన నైజం. ఇటీవల సోషల్ మీడియాల్లోను ఆయన స్పీడ్ గా ఉన్నారు. తాజాగా అతడు షేర్ చేసిన ఓ ఫోటోగ్రాఫ్ అభిమానుల్లో హాట్ టాపిక్ గా మారింది. జగ్గూభాయ్ స్టైలిష్ ఫ్యాంట్ ధరించి, బ్లాక్ టీషర్ట్ పై లాంగ్ కోట్ తో ఎంతో స్టైలిష్ గా కనిపించాడు. కళ్లకు ఆ రేబాన్, మెడలో ఎగ్జిక్యూటివ్ బ్యాగ్ తో స్టైల్ అదిరిపోయింది. ఈ ఫోటోగ్రాఫ్ లో అతడు ఎంతో నేచురల్ గా కనిపిస్తున్నాడు. అంతకుమించి అతడి ఫ్యాషన్ సెన్స్ అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. ఇన్ స్టాలో షేర్ చేసిన ఈ ఫోటోగ్రాఫ్ కి అతడు ఇచ్చిన క్యాప్షన్ కూడా ఆకట్టుకుంది.బజారుకి పోదాం రండి! అంటూ జగపతి ఫన్నీ కోట్ ని ఇచ్చారు. కెరీర్ మ్యాటర్‌కి వస్తే... జగపతిబాబు ఇటీవల స్టార్ హీరోల సినిమాల్లో సహాయక పాత్రల్లో నటిస్తున్నారు. లెజెండ్, శ్రీమంతుడు, నాన్నకు ప్రేమతో, రంగస్థలం,

# స్టార్ డైరెక్టర్‌తో టిల్లు



ఎంత పెద్ద డైరెక్టర్ కి అయినా హీరో దొరకడం కష్టంగా మారిన సంగతి తెలిసిందే. స్టార్ హీరోలంతా వేర్వేరు ప్రాజెక్ట్ లతో బిజీగా ఉంటున్నారు. ఎప్పుడో జరిగిన కమిట్ మెంట్లను ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ వస్తున్నారు. టైర్ -2 హీరోలు కూడా అంతే బిజీగా ఉంటున్నారు. పైగా టాలీవుడ్ ది పాన్ ఇండియా రేంజ్ కావడంతో? హీరోల ప్లానింగ్ కూడా అదే లెవల్లో ఉంటుంది. ఈ నేపథ్యంలో ఆషామాషీ కథలతో అప్రోచ్ అయితే పనవ్వడం లేదు. బ్లాక్ బస్టర్ ఇచ్చిన డైరెక్టర్లు కూడా క్యూలో ఉంటున్నారు. %-%ఫ్యామిలీ స్టార్%-% తర్వాత తర్వాత దర్శకుడు పరుశురాం ఇంత వరకూ కొత్త ప్రాజెక్ట్ ప్రకటించని సంగతి తెలిసిందే. అంతకు ముందు మహేష్ తో %-%సర్కారు వారి పాట%-% అంటూ మాస్ హిట్ అందుకున్నాడు. అలాంటి డైరెక్టర్ ఫ్యామిలీ స్టార్ తర్వాత హీరో కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి వచ్చింది. చూసి చూసి అతడు తాజాగా యంగ్ హీరో సిద్దు జొన్నలగడ్డను సెట్ చేసినట్లు తెలుస్తోంది. ఇద్దరి కాంబినేషన్ లో ఓ సినిమాకి రంగం సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఇటీవలే లైన్ వినిపించిన పరుశురాం నచ్చడంతో దాన్ని డెవలప్ చేసే పనిలో ఉన్నాడుట. ఆ పనులు ఏడాది ద్వితియార్ధానికి పూర్తవుతాయని అంటున్నారు. అనంతరం చిత్రాన్ని పట్టాలెక్కించాలని ప్లాన్ చేస్తున్నారట. ఈ చిత్రాన్ని నిర్మించడానికి దిల్ రాజు ముందుకొచ్చారట. ఫ్యామిలీ స్టార్ ని కూడా రాజుగారే నిర్మించిన సంగతి తెలిసిందే. అయితే ఈ సినిమా భారీ అంచనాల మధ్య రిలీజ్ అయినా ఆశించిన ఫలితాలు సాధించలేదు. నిర్మాతకు నష్టాలే తెచ్చి పెట్టింది. ఇప్పుడా నష్టాలను పూడ్చడం కోసం మరో సినిమా పరశురాం అదే బ్యానర్లో చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. సిద్దు జొన్నల గడ్డ మంచి ఫాంలో ఉన్నాడు. యూత్ ఫుల్ హీరోగా మంచి క్రేజ్ ఉంది. యూత్ ఫుల్ స్టోరీలు రాయడంలో పరశురాం స్పెషలిస్ట్ . ఈ నేపథ్యంలో సిద్దు కోసం మంచి స్టోరీ సిద్ధమవుతుందనే అంచ నాలున్నాయి.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com